స్థాపితము 1925 అక్టోబర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎస్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

నంపుటం 16 * సంచిక 42 | హైదరాబాద్ | 13-2-63 | బుధవారం | 4 పేజీలు 7 నయాపైసలు

మునిసిపల్ కాంగ్రెసు పార్టీలో మరొ 8 మంది చేరిక

హైదరాబాద్, ఫిబ్ర 12: హైదరాబాద్ మునిసిపల్ కాంగ్రెసు పార్టీ సమావేశం నిన్న జరిగినప్పుడు ప్రతిపక్షాలకుచెందిన మరో 8 మంది కాంగ్రెసుపార్టీలో చేర్చుకోబడినారు. దీనితో 94 గురు కార్పొరేటర్ల లోనూ 62 మంది కాంగ్రెసువారున్నట్లవుతున్నది. నిన్న చేరినవారు వీరు: శ్రీయుతులు మోయిన్ బేగ్, ఎం.ఏ. బషీర్, సి. నరసిమ్మ, ఎం.బి. కుమార్: ఆర్- బాబయ్య, టి- అంజయ్య, కె- గండయ్య, జి- బాబూరావు. వీరిలో శ్రీ కుమార్ కమ్యూనిస్టు టికెట్ పై బోయిగూడా మండి ఎన్నికయినారు-

ఇంకా చైనా నిర్బంధంలో 3319 మంది భారత సైనికులు

న్యూఢిల్లీ, ఫిబ్ర 12: చైనా నిర్బంధములోఉన్న భారత సైనికుల తుదిజాబితా నేడు రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా భారత ప్రభుత్వానికి చేరింది. తాముపట్టుకున్నవారి పేర్లన్నీ వంపించివేసినట్లు చైనా పేర్కొన్నది. ఈజాబితా ప్రకారం చైనాపట్టుకున్న మనసైనికుల మొత్తంసంఖ్య 4057. ఇంకా 3319 మంది చైనానిర్బంధంలోనే ఉన్నారు. నేపాలోని వివిధస్థావరాలలో అడపాదడపా యిప్పటికి విడుదల చేయబడిన మన సైనికులు 715 మందిని ఉన్నారు. మరో 18 శవాలను కూడా అందజేశారు.

చైనా జవాబుకోసం తగు కాలం ఓపిక వహిస్తాం



కర్నూలుజిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి ముఖ్యమంత్రికి జాతీయ రక్షణనిధి విరాళంగా రు- 7772లు అందజేశారు.

భారత విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ

కొలంబోదేశాలు తమకృషి కొనసాగించాలని చైనా అధ్యక్షుడు లీషావ్‌చీ సలహా

న్యూఢిల్లీ, ఫిబ్ర 12

సరిహద్దు వివాదంపై ఉభయదేశాలూ పరస్పర సమాలోచనలు జరుపడానికి అనువుగా కొలంబో ప్రతిపాదనల్ని చైనా ఆమోదించడానికిగాను తగుకాలం భారతప్రభుత్వం ఓపికపట్టగలదని విదేశాంగశాఖ ప్రతినిధి నేడు వెల్లడించారు. ఇంకా కొలంబో దేశాలు చైనాతో పత్రవ్యవహారం సాగిస్తూనేఉన్నాయనీ బహుశా కొద్దివారాల్లోనే చైనా వైఖరిని వారు విశదం చేస్తారనీ ఆయన తెలిపారు.

విదేశాంగశాఖ ప్రతినిధి నేడు విలేఖరులతో ముచ్చటిస్తూ నూతనఇరాక్ ప్రభుత్వానికి భారత పరిగణన గురించి త్వరలోనే ప్రకటన వెలువడుతుందన్నారు- ఇరాక్‌లోని భారతరాయబారి పాదతలిఖాన్ ఆదివారం వాడు ఇరాక్ విదేశాంగ మంత్రి తాలిబ్ హుస్సేన్ అలీ షబీబ్‌ను కలిశారట. ఇరాక్‌లో పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నట్లు తెలిసిందని ఆయన ప్రస్తావించారు.

విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ రేపు అయిలదేశ అధ్యక్షుడు వీరుట్ వెళుతున్నారు- ఆయన కొన్ని తూర్పు ఐరోపా రాజ్యాలు పర్యటిస్తారు. వీరుట్‌లో రెండుదినాలుండి ఆయన యుగోస్లావియా రాజధానికి వెళుతారు.

చైనా అధ్యక్షుని దృక్పథం

చైనా. ఇండియా సమాలోచనల పరిస్థితులను సాధించడానికి ఎదురవుతున్న ప్రశ్నలకు నిరాశ పడకుండా తమ ప్రయత్నాల్ని కొలంబో దేశాలు కొనసాగించాలని చైనా అధ్యక్షుడు లీషావ్ చీ నేడు కోరారు.

యీరాత్రి కాంబోడియా అధ్యక్షుడు ప్రిన్స్ నరోదం సిహనౌక్ గౌరవార్థం జరిపిన విందులో మాట్లాడుతూ లీషావ్ చీ సరిహద్దు వివాదంపై ఇండియాతో చర్చలను ప్రారంభించడానికి చైనా కుతూహలంతో ఉన్నదనీ అవసరమైతే తొందరపడకుండా వేచి ఉండగలదుకూడాఅనీ తెలిపాడు-

ఇండియా కయ్యానికి కాలుదువ్వకపోతే వివాదగ్రస్త ప్రదేశాల్లోకి ప్రవేశించకుండాఉంటే యిప్పుడు ఉభయదేశాల సరిహద్దుల్లో ఏర్పడిఉన్న పదిలపరిస్థితి తిరిగి స్థిరం చేయబడవలసిన అవసరం ఉండబోదనికూడా ఈ సందర్భములో లీషావ్ చీ అన్నారు-

కాశ్మీర్ సమస్యపై సంప్రదింపులు

లార్డుహోంతో జఫరుల్లాఖాన్ సమావేశం

లండన్, ఫిబ్రవరి 12

బిటిష్ విదేశాంగ కార్యదర్శి లార్డుహోంను పర్ మహ్మద్ జఫరుల్లా కలిసినప్పుడు కాశ్మీర్ సమస్యను మరి కొన్ని సమస్యలను చర్చించారని ఇక్కడి పాక్ హైకమీషన్ ప్రతినిధి వెల్లడించారు.

సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు జఫరుల్లాఖాన్‌కు లార్డుహోం విందు ఇచ్చారు. లండన్‌లో ఐదు రోజులుండి జఫరుల్లాఖాన్ న్యూయార్కుకు ప్రయాణమైనారు.

శాసనసభ సెక్రెటరియేటులోని ఎదవుల గ్రేడు తగ్గింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

శాసనసభ సెక్రెటరియేటు, డిప్యూటీ సెక్రెటరీ, శాసన మండలి సెక్రెటరీ పదవిని పునర్విభజనలో కాకతాళీయంగా ఒక సంవత్సరం వరకు రాష్ట్ర శాసనసభ అసిస్టెంటు సెక్రెటరీ గ్రేడుకు తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీ ఆర్- సాంబశివరెడ్డి రాష్ట్ర శాసనసభ అసిస్టెంట్ సెక్రెటరీగా నియమించబడిన.

మహానందా నదిపై కొత్తరోడ్డు బ్రిడ్జి

3 న్నర మైళ్ళబ్రిడ్జి నిర్మాణం 15 నెలల్లో పూర్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

మహానందానదిపై దిల్లీగ్రామాట్ వద్ద కొత్తగా నిర్మించబడిన 3 న్నర మైళ్ళ హైలెవెల్ రోడ్డు బ్రిడ్జికి రేపు కేంద్రరవాణా కమ్యూనికేషన్లమంత్రి శ్రీ అగ్ జీవన్‌రామ్ ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ బ్రిడ్జి మూలముగా బీహార్, పశ్చిమబెంగాలు రాష్ట్రాల మధ్య రోడ్డుసంబంధం ఏర్పడుతుంది. ఇంతకుముందు ఈ బ్రిడ్జి లేకపోవడము వల్ల సంవత్సరంలో ఆరునెలలు మహానందా నదిలో నీటిమట్టం పెరిగినప్పుడు ఈ రహదారి మూసివేయబడుతూ ఉండేది.

ఈరోడ్డు బ్రిడ్జి అత్యంతతక్కువఖర్చుతో కాలంలో-15 నెలల్లో సుమారు ఒక రూపాయల ఖర్చుతో నిర్మించబడింది. బీహార్‌లో మహానందానదిపై ఇదే మొట్టమొదటిరోడ్డుబ్రిడ్జి. పశ్చిమ బెంగాలులో మహానందానదిపై సోనాపూర్ వద్ద ఇప్పుడు నిర్మాణంలోఉన్న మరోబ్రిడ్జి పూర్తిఅయితే అస్సాములోనూ, మిగతా దేశంలోనూ వంద సంవత్సరంపాడుగుతా రోడ్డుసంబంధం నెలకొల్పబడుతుంది. ఇది బీహార్ పశ్చిమ బెంగాలులో మహానందానదిపై మాల్దా వద్ద నిర్మించబడుతున్న మరో బ్రిడ్జి పూర్తిఅయితే కలకత్తాకు రోడ్డు కమ్యూనికేషన్లు మెరుగవుతాయి.

కృష్ణా గోదావరీ జలాలు:

త్వరలోనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

అన్ని రాష్ట్రాలకూ ఆమోదయోగ్యంగా ఉండవచ్చునని ఇబ్రాహిం విశ్వాసం

హైదరాబాద్ ఫిబ్రవరి 12

కృష్ణా గోదావరీ నదీ జలాల పంపిణీ సమస్యపై వివిధ రాష్ట్రాల దృక్పథాలను అవగాహన పరచుకున్న కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ఒక పరిష్కారాన్ని సూచించగలదనీ అది అన్ని రాష్ట్రాలకూ ఆమోదయోగ్యంగానే ఉండగలదని విశ్వసిస్తున్నాననీ నేడు కేంద్ర ఇరిగేషన్ మంత్రి హాఫీజ్ మహమ్మద్ ఇబ్రాహిం ప్రకటించారు.

కేంద్రమంత్రిఇబ్రాహిం, డిప్యూటీ మంత్రి శ్రీ అంగేశన్‌తోసహా నిన్న, నేడు రాష్ట్రమంత్రులతోను అధికారులతోను నదీజలాల విషయమై చర్చలు జరిపారు. రెండురోజులు జరుగగలవనుకున్న ఈచర్చలు ఒక్కరోజులోనేముగిశాయి. నేడు 3 గంటల పాటు ముఖ్యమంత్రి బసలో సాగిన యీ చర్చల్లో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ.వి. సుబ్బారెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర చీఫ్ ఇంజినీర్‌లు పాల్గొన్నారు.

కేంద్రం ఈ నదీజలాల సమస్యపై విడ్డ యాలు కిమీకూ నేపుడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వదృక్పథాన్నిపూర్తిగా దృష్టిలో ఉంచుకుంటుందనీ, అలాగే ఈ నదీజలాలపై హక్కుతెలుపుకున్న ఇతర రాష్ట్రాల వాదనకూడా పరిశీలనలో ఉంటుందనీ హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం ప్రకటనలో ఉంది.

చర్చలఅనంతరం విలేఖరులు కేంద్ర మంత్రులిద్దరూ కలువగా శాసనసభ్యులు కలువగా శాసనసభ్యులు ఎక్కువగా శాసనమేమీ చెప్పజాలమని అన్నారు.

రాష్ట్రాలు కుదుర్చుకున్న ఒప్పందాల్ని మన్నించడం కేంద్రం బాధ్యత కాదాఅన్న ప్రశ్నకు ఇబ్రాహింఒప్పందాల్ని మన్నించడం అందరి బాధ్యత అన్నారు. అంతకన్న ఆయన వివరించ నిరాకరించారు. వివిధ ప్రాజెక్టుల్ని అమలులోకి తేవడానికి ప్రయత్నించడమే తమకృషి లక్ష్యమని శ్రీ అంగేశన్ వర్ణిస్తూ పేర్కొన్నారు. శ్రీ శైలం, పోచంపాడు ప్రాజెక్టులకు అనుమతి ఇస్తారా అని ప్రశ్నించగా ఆయన విడివిడిగా ప్రాజెక్టులను గురించి శాసనమేమీ చెప్పబోనన్నారు. మరోఅంతర్ రాష్ట్ర సమావేశమేమీ జరుగదన్నారు కూడా.

శ్రీ అంగేశన్ ఈరాత్రే మద్రాసు వెళ్ళారు. ఇబ్రాహిం రేపుప్రయాణం విమానంలో మద్రాసు చేరుతారు.

ఇబ్రాహీం హామీ

శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, వావిలాలగోపాలకృష్ణయ్య (ఎం.ఎల్.ఏలు), మహబూబ్ ఆదంలు కృష్ణా-గోదావరీ నదీజలాల ఆధారపడనంపం ఆధ్వర్యాన ఈ పాయంత్రం కేంద్ర మంత్రిని కలువగా నదీజలాల విషయములో ఆంధ్రప్రదేశ్‌కుగల వ్యాయబద్ధమయిన హక్కులకు భంగంరానియమని ఇబ్రాహిం హామీ యిచ్చారు. శ్రీ శైలం, పోచంపాడు ప్రాజెక్టుల విషయంలో ఆందోళన చెందవలసిన లేదని కేంద్రమంత్రులు తమకు చెప్పారని శ్రీ గోపాలకృష్ణయ్య అన్నారు వర్ణిస్తూ చర్చలన్నీ ముగిసిన తర్వాత గుల్జారీలాల్ కమిషన్ నివేదిక ప్రచురించబడుతుందనీ ప్రయోజిత పార్టీల వారు కూడా స్వీకరించవచ్చునాయని వారన్నారంట. అంతర పరిస్థితి తొలిగే వరకూ ఆ నివేదిక పరిశీలన అయిదా వేయాల్సిందిగా ప్రతినిధి వర్గం కోరారు-

ఆర్థికమంత్రి శ్రీ ముగార్జీదేశాయి ఉభయ సభలలోను సాధారణ బడ్జెటును ఫిబ్రవరి 28వ ప్రవేశపెట్టుతారు. రాజ్యసభలో మార్చి 4, 5, 6 తేదీలలోను లోకసభలో మార్చి 8, 12, 13, 14, 15 తేదీలలోను చర్చ సాగుతుంది. వివిధ డిమాండ్లపై ఓటింగ్ మార్చి 16 నుండి ఏప్రిల్ 16 లోగా పూర్తయి ఫైనాన్స్ బిల్లు ఏప్రిల్ 17, 18 లలో లోకసభ పరిశీలిస్తుంది.

రాజ్యసభ మార్చి 19న వాయిదా పడుతుంది, తిరిగి మూడు వారాలు వారాల అనంతరము రాజ్యసభ సమావేశమయితే ఫైనాన్స్ బిల్లు పరిశీలిస్తుంది.

భారత రక్షణ నిధికి ధనవస్తు విరాళాలు

ప్రపంచంలోని 35 దేశాల నుండి అభ్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

భారత జాతీయ రక్షణనిధికై ధనవస్తురూపంలో 35 దేశాలలోని భారతీయులు ఇతరులు విరాళాలందించారు. ఇట్టివిరాళాలు ఎక్కువగా అసియా ఆఫ్రికా దేశాలనుండిఅందినవి. జపాన్‌లోనిభారతజాతీయులు రు. లక్షవిరాళాన్ని పంపారు. ఇందులో జపానీయులు వారిసంస్థలు ఇచ్చినవిరాళాలు గూడా కలవు. అఫ్ఘానిస్తాన్‌లోని భారత వ్యాపారస్తులు 275 వేల అఫ్ఘాన్ జాబాల సేకరించిపంపారు. ఇదే విధంగా మలయాప్రజలు 6776 మలయన్ డాలర్ల విరాళమిచ్చారు.

అఫ్ఘానిస్తాన్‌నుండి భారత సైనికులకై ఐదుకోటావిమానాలలోఎండుఫలాలు 88టాన్సినిస్టర్లు ఉన్నివస్తువులు పరివలబడినవి. మనిలాలో ఈ మధ్య జరిగినవజ్రలలో రు 80వేలనగదు కొన్ని బంగారు నగలు భారతరక్షణనిధికై సమాలయినవి. ఫిలిప్పైనుసి రు. 6వేలఇకపైగా విరాళాలు వచ్చాయి. బాంకాక్‌లో ఈమధ్య రు.23వేల 20 తులాల బంగారం వసూలు చేయబడింది. సౌదీఅరేబియా ప్రభుత్వం 2 వేలపౌండ్ల విరాళం ప్రకటించింది జపాన్‌లోని భారతీయులు తమ జవాన్లకై ఉన్ని బ్లాంకెట్‌ల 500సేకరించారు. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని భారతీయులు ఇప్పటి వరకు, 150 వేల సేకరించారు.

కెన్యాప్రజలు నైరోబిలోని భారత హైకమిషనర్‌కు 9865వందల పౌండ్లు అందించారు. ఉగాండాలో భారత రక్షణనిధికై 5 వేలపౌండ్లు జంజిబారులో 3 వేలపౌనులు, మొంబాసాలో 4వేల పౌన్లు పోగయినవి. సూడాన్‌లోని భారతీయులు రు. 307775 విరాళంకాక బంగారాన్ని బంగారువగలమఇచ్చారు. ఇథోపియాలోనిభారతీయులు రు- 3 లక్షలు ఇచ్చారు-ఇదేదేశంనుండి 5వేలపౌండ్ల గుప్తదానం దొరికింది.

మారిషస్‌లో ముఖ్యమంత్రిడాక్టర్ రామగూలమ్ ఒక నెలవేతనం రు. 3వేల విరాళమిచ్చాడు. ఇక్కడ రు- 185 వేల నిధిపోగయింది- నయాసాలాండ్‌లో 15వేలపౌండ్ల విరాళాలు లభించాయి- పశ్చిమజర్మనీ ప్రభుత్వం 120 టన్నుల ఉన్నివస్త్రాలు- ఇతర సామాగ్రి ని భారత సైనికులకై ఇచ్చింది- పశ్చిమబెర్లిన్‌లోని భారతీయులు 2890 మార్కులు ఇచ్చారు-

గ్రీసురాజు దంపతులచే మహాబలిపురం సందర్శన

మహాబలిపురం, ఫిబ్ర 12

గ్రీసురాజదంపతులు పాల్, ఫ్రెడరికాలు ఈనేల మద్రాసుకు 30 మైళ్ళ దూరంలోఉన్న ప్రఖ్యాత చారిత్రక స్థలము మహాబలిపురం సందర్శించి అక్కడి చారిత్రకశాల విశేషాలను చూశారు-

చైనాప్రధాని చౌఎన్‌లే సమాధానం

శాంతివేచిఉన్నటుల అలిసత్రి ప్రకటన

కైరో, ఫిబ్రవరి 12

ఇండియా-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికై కొలంబో సమావేశ రాజ్యాలు చేసిన ప్రతిపాదనల గూర్చి శాంతి పంపిన సందేశానికి ఇంకా చైనాప్రధాని చౌఎన్‌లేనుండి సమాధానంఅందలేదని తమప్రభుత్వం ఈ సమాధానానికై వేచిఉన్నదని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధానిఅలిసత్రి తెలిపారు

కొలంబోలో సమావేశమైన తటస్థ రాజ్యాలు. బర్మాసిలోన్ కాంబోడియా, ఘనా, ఇండోనేషియా, ఐక్య అరబ్ రిపబ్లిక్ ఇండియా చైనా సరిహద్దు వివాదంపై పరస్పరసరిహద్దుల ఉంచుకుంటూనే ఉన్నాయని అలిసత్రి వివరించారు.

ప్రతిభావంతులగు విద్యార్థులకు ప్రోత్సాహం

కైరూర్, ఫిబ్రవరి 12

మెరిట్ స్కాలర్ షిప్‌లు మరియు హైస్కూలు అనంతర విద్యను అభ్యసించే ప్రతిభావంతులగు విద్యార్థులకైరు. 9 కోట్లు కేటాయించబడినవని కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి మొన్న తెలిపాడు.

డాక్టర్ శ్రీమాలి బికానీర్‌లో పాఠశాల పబ్లిక్ పాఠశాల 19 వ స్థాపక దిన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు-

నగరంలో కలరా పూర్తిగా నిరోధం

హైదరాబాద్, ఫిబ్రవరి 12

హైదరాబాద్ నగరంలో ఇప్పుడు కలరావ్యాధి పూర్తిగా నిరోధించబడింది.

నగరంలో మొత్తంమీద 158 మందికి కలరాసోకగా 5 గురు చనిపోయారనీ, హైదరాబాద్ జిల్లా ఆసుపత్రిలో 92 మందిని చేర్చగా 13 గురు చనిపోయారనీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల ద్వారా తెలుస్తున్నది.

మొత్తం 84938 మందికి కలరా టీకాలు వేశారు.

భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం

రెండవదశలో 100 మెగావాట్ యూనిట్ల ఉత్పత్తి

హైదరాబాద్, ఫిబ్ర 12

రామచంద్రపురంలోస్థాపించే భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం రెండవ దశలో నూరు మెగావాట్ యూనిట్ల ఉత్పత్తికి సంబంధించిన సవరించబడిన రిపోర్టును చెకోస్లవాక్ ప్రభుత్వం ఈవరకే భారత ప్రభుత్వానికి పంపినదని నేడు ఇక్కడ ఢిల్లీలోని చెకోస్లవాక్ కౌన్సులర్ ఆర్థిక వ్యవహారాల ప్రతినిధి శ్రీ. జుకుల్ తెలిపారు.

రామచంద్రాపురంలోభారీవిద్యుత్ పరికరాల కర్మాగారం రెండవదశలో యెక్కువ వ్యయం లేకుండానే నూరు మెగావాట్ల యూనిట్ల తయారు చేయవచ్చని వీరన్నారు.

భారత ప్రభుత్వ కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్ పథకాలపై పేపెడ్డ యూనిట్లు ఉత్పత్తి చేసేలా ఈప్రాజెక్టు రిపోర్టు సవరించ బడినదని ఇందువల్ల భారీ విద్యుత్ పరికరాలకర్మాగారము తొలి దశ నిర్మాణములో యెట్టి అవరోధాలు ఉండలేవని జుకుల్ తెలిపారు. ఈ కర్మాగారంలో 1968 వరకు 12 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే యూనిట్లు ఉత్పత్తి ప్రారంభమవుతుంది. 197 వరకు దీనిలో 5వ మెగావాట్ యూనిట్ల ఉత్పత్తి ప్రారంభం కాగలదు. ఆతర్వాత 10 మెగావాట్ల యూనిట్ ఉత్పత్తి చేపట్టబడుతుంది.

ప్రకృతి చికిత్సా కేంద్రం

యు. ఎన్. ధేబర్ ప్రారంభోత్సవం

వార్ధాగంజ్, ఫిబ్రవరి 12

కాంగ్రెసు మాజీ అధ్యక్షులు యు.ఎన్. ధేబర్ జన్మభూమిలో బజాజ్ వర్ధంతి సందర్భంగా నిన్న ఇక్కడ శాంతిపట్టి నేచురోపతి సెంటర్‌కు ప్రారంభోత్సవం చేశారు.

ఈ కేంద్ర ప్రారంభోత్సవమువల్ల ప్రజాసేవకు ఒకసాధనం ఏర్పడగలదని శ్రీ ధేబర్ అన్నారు. ఈ సంస్థ విజయాన్ని కోరుతూ పలువురి సందేశాలు అందినవి.

శాసన మండలికి శ్రీ సీతారామరెడ్డి ఎన్నిక వివాదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

తెలంగాణ గ్రాడ్యుయేట్ల నియోజకవర్గం నుండి శాసన మండలి ఎన్నికయిన శ్రీ సీతారామరెడ్డి ఎన్నికను ధాఖలాచేస్తూ పెట్టుకున్న దరఖాస్తుపై ఆంధ్రప్రదేశ్ తీర్పునకు సుప్రీం కోర్టు శ్రీ కె- పై కోర్టులో వెంకటాచారియం పెట్టిన అపీలు దరఖాస్తు కొట్టివేయబడింది.

కాశ్మీర్‌లో 35వేల ఆస్తి పాకిస్తానీలచే లూటీ

జమ్ము, ఫిబ్రవరి 12

యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించి వచ్చి పాకిస్తానీలు కాశ్మీర్‌లో 35 వేల విలువగల ఆస్తిని లూటీ చేశారని కాశ్మీర్ శాసనమండలిలో ప్రధాని బక్షి గులాంమహ్మద్ తెలియజేశారు కిందటేడు 107 సరిహద్దుల్లో ఘన సంఘటనలు జరిగాయని ఆయనచెప్పారు ఈ సంఘటనల్లో యిద్దరు చనిపోయారు, 7 గురు గాయపడ్డారు.

కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్ రాజీనామా

చైనాను నిరసిస్తూ మాస్కోను బలపరుస్తూ పార్టీ జాతీయ మండలి తీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ రాజీనామా చేశారు. నేడిక్కడ ముగిసిన పార్టీ జాతీయ మండలి ఆ రాజీనామాను ఆమోదించినట్లు అధ్యక్షులు శ్రీడాంగే తెలియజేశారు.

పార్టీ విధానాల నిర్ణేతృమండలి అయిన జాతీయ మండలి క్యూబా-ఇండియా సరిహద్దుల విషయంలో చైనాను నిందిస్తూ మాస్కో విధానానికి బహిరంగంగా మద్దతు ప్రకటించే తీర్మానం ఒకటి ఆమోదించింది కూడా.

కమ్యూనిస్టు దేశాలమధ్య ఉన్న సైద్ధాంతిక విభేదాల పరిష్కారానికి మాస్కో సూచించినట్లు ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలసమావేశం జరుగాలన్న ప్రతిపాదనను జాతీయ మండలి యీతీర్మానంలో బలపరిచింది.

నేడు సమావేశాలు ముగిసిన పిమ్మట శ్రీ డాంగే విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ నంబూద్రిపాద్ రాజీనామా కారణాలను వెల్లడించ నిరాకరించారు-ఇప్పట్లో ప్రధానకార్యదర్శిపదవి ఖాళీ చేయబడదనికూడా అన్నారు.తొలుతనాళ్ళదాకా శ్రీనంబూద్రిపాద్ ప్రధాన కార్యదర్శి పదవి నిర్వహించడాలసందున రాజీనామా ఆమోదించామని శ్రీడాంగే తెలుపగా మళ్ళీ ఆయన తొలగిన్నళ్ళతర్వాత ప్రధానకార్యదర్శి అవుతారా అన్న ప్రశ్నకాయన శ్రీ నంబూద్రిపాద్‌కు ఇష్టంఉంటే తిరిగి కావచ్చునన్నారు- కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక న్యూఏజ్ సంపాదక పదవికి కూడా శ్రీ నంబూద్రిపాద్ రాజీనామా చేశారు. అయితే ఆయన కేంద్ర సెక్రటేరియట్ సభ్యుడుగా మాత్రం కొనసాగుతారు.

నేడు జాతీయమండలి తీర్మానాన్ని గురించి వివరిస్తూ శ్రీ డాంగే భారత ప్రభుత్వ విధానాల అమలువిషయంలో కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వాన్ని విమర్శించిందేగాని విధానాల మౌలికాంశాల నామంజూరాన్ని గుర్తించిందన్నారు. ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సమావేశం ద్వారా కమ్యూనిస్టు సమైక్యత దృఢపడగలదని ఆయన ఆశించారు.

కొలంబో ప్రతిపాదనల్ని ఇండియా ఆమోదించినందుకు కమ్యూనిస్టుపార్టీ యీతీర్మానంలో హర్షం వెల్లడించినట్లు శ్రీడాంగేవివరించారు-చైనాకూడా దేశరక్షకుగా వాటిని ఆమోదించాలని కమ్యూనిస్టుపార్టీ ఆశించింది-

ప్రస్తుత అవసరాలను తీరుస్తున్నట్లు నటిస్తూ సామ్రాజ్య వాదశక్తులు స్వార్థాలను పోషించుకోకుండా జాగ్రత్తపడాలనీ, కాంగ్రెసులోనే ఉన్న జనసంఘ స్వతంత్రపార్టీ దృక్పథాల వారినుండి జాగ్రత్తపడాలనీ కూడా పార్టీ జాతీయమండలి హెచ్చరిస్తూ తీర్మానించిందట, ఈ వ్యక్తులకు తోడుగా పి. ఎస్. పి, సోషలిస్టుపార్టీలు కూడా వ్యవహరిస్తున్నందుకు విచారం వ్యక్తపరచబడింది.

కాశ్మీర్‌లోయను పాకిస్తాన్‌కువదిలివేయడాన్ని కమ్యూనిస్టుపార్టీ ఆమోదించజాలదని శ్రీ డాంగే తెలిపారు. 750మంది కమ్యూనిస్టుల్ని నిర్బంధములో ఉంచినందుకు నిరసిస్తూ మరో తీర్మానం చేయబడినట్లాయనచెప్పారు.

ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం రాపడానికై బ్యాంకులు, వంచదారపరిశ్రమ, జనుము, మైనింగ్ పరిశ్రమల్ని జాతీయంచేయాలని శ్రీడాంగే నేడు సూచించారు.

భారత కమ్యూనిస్టు పార్టీ ఆభరణాల్ని 14వన్నె బంగారంతో చేయాలన్న నిర్బంధానికి ప్రతికూలమనీ బంగారం మధ్యతరగతి వారికి ఆర్థికమయిన ఆస్తి కాబట్టి ఆభరణాలు స్వల్పమయిన బంగారములోనే చేయబడాలనీ అవసరమయితే ఇంతకన్నా మించి ఆభరణాలు ఉంచుకోరాదని పరిమితి పెట్టవచ్చునని శ్రీ డాంగే తెలియజేశారు.

ఫిబ్ర 19 నుండి మే 3 వరకూ పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 12

కొలంబో ప్రతిపాదనల్ని చైనా అంగీకరించని పరిస్థితుల్లో ప్రభుత్వ విధానము, అవాంతర పరిస్థితి కాలవ్యవధి, బంగారం కంట్రోలుమున్నగు అంశాలు వచ్చే వారము పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ సందర్భముగా ప్రధానాంశాలు కాగలవని తెలుస్తున్నది.

ఉభయ సభల సంయుక్త సమావేశములో ఫిబ్రవరి 19 ఉదయము 11 గంటలకు రాష్ట్రపతి ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగాభినందన తీర్మానముపై 20, 21, 22, 25 తేదీల్లో ఉభయ సభలూ చర్చలు సాగిస్తాయి. రైల్వే బడ్జెటు, సాధారణ బడ్జెటు ఏప్రిల్ 20 వాటికి ఆమోదింపబడుతాయని తెలుస్తున్నది. ఈ లోగా ప్రధాన శాసన కార్యక్రమమేమీ ఉండదు. లోకసభ మే 8న వాయిదా పడుతుంది.

ఫిబ్రవరి 19న ప్రవేశపెట్టబడే రైల్వే బడ్జెటును రాజ్యసభలో ఫిబ్రవరి 25, 27, 28 తేదీల్లోను లోకసభలో ఫిబ్రవరి 28, మార్చి 1, 2, 4, తేదీల్లోను చర్చిస్తారు. ఈ బడ్జెటు డిమాండ్లను లోకసభ మార్చి 5, 6 తేదీల్లో పరిశీలిస్తుంది.

ఉన్నత శ్రేణికి చెందిన క్లీనింగుకు సకాలంలో అవ్వడానికి
ఫ్రాన్సిస్ మేబట్టలను వుపయోగించండి

బంగారం అసలు విలువ

గడ్డు రోజులలో కనబడుతుందని శ్రీ రాజాజీ

బొంబాయి, ఫిబ్ర 12

తన వివాహ కాలంలో పెట్టిన బంగారు ఆభరణాలను (మాంగల్యం మొదలైనవి) భారతమహిళ ధరిస్తున్నదని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచార్యులవారు నిన్న యిక్కడ చెప్పారు. కుటుంబ బరువు బాధ్యతలను నిర్వహించే విషయములో ఆమె దీనిని ఒక గుర్తుగా ధరిస్తున్న దన్నారాయన.

నిన్న యిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ రాజాజీ ప్రసంగిస్తూ భారత ఆర్థిక మంత్రికి దేశంలో సమర్పించబడుతున్న బంగారు విరాళాల ఆత్యర్థ్యాన్ని పరిశీలిస్తే మంచిశకునం స్ఫురించదన్న అభిప్రాయాన్ని వెల్లడించారు. గడ్డు రోజులలో అక్కరకు రాగలదన్న ఉద్దేశంతో భారతమహిళ బంగారాన్ని కొనుక్కోవటం జరుగుతోందన్నారు.

దేశంలోవున్న బంగారమంతా యిప్పుడే ఖాళీ చేసుకొంటే వాస్తవమైన అత్యవసర పరిస్థితులేర్పడ్డవాడు బంగారమెక్కడనుంచి వస్తుందన్నారాయన.

బొగ్గు ఉత్పత్తి టెక్స్‌టైల్స్ మిల్లులు

ప్రభుత్వంచే లైసెన్సుల మంజూరీ

న్యూఢిల్లీ, ఫిబ్ర 12

బిహార్ బెంగాల్‌లో బొగ్గుఉత్పత్తిని హెచ్చించేందుకు భారత ప్రభుత్వం తమధ్య పెక్కు లైసెన్సుల మంజూరు చేసింది. గుజరాత్ పశ్చిమ బెంగాల్‌మధ్య ప్రదేశ్ మహారాష్ట్ర మైసూర్ ఉత్తరప్రదేశ్‌లో ప్రతి చెక్స్‌టైల్ మిల్లులలో మరకడుళ్ళు కొచ్చింపునకు గూడా ప్రభుత్వం లైసెన్సుల మంజూరు చేసింది.

బిహార్ బెంగాల్ మహారాష్ట్ర ఉత్తరప్రదేశ్ పవర్ ఆల్కొహాల్స్ భారీ ఉక్కు సామాగ్రి ఉక్కుపీట్ల ఉత్పత్తికి గూడా లైసెన్సులు ఇవ్వబడినవి.

నైజీరియా ప్రధాన న్యాయమూర్తి భారతదేశ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

భారతదేశంలో పదిహేడురోజుల పాటు పర్యటించడానికై వచ్చిన నైజీరియా ప్రధాన న్యాయమూర్తి సర్ అడెటోకుంబో అడెమొలా నిన్న రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌ను దర్శించారు.

వీరు ప్రధాని నెహ్రూను గూడా కలశారు. సర్ అడెటొకుంబో సుప్రీం కోర్టుకు వెళ్ళి కొంతసేపు కోర్టు విచారణను చూచారు. నిన్న ఉదయం వీరు రాజఘాట్‌కు వెళ్ళి గాంధీజీ సమాధిపై పుష్పగుచ్ఛాన్ని ఉంచారు.

కడపకర్నూలు జిల్లాలలో ప్రణాళికా మంత్రి పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 12

ప్రణాళిక, పంచాయతీ రాజ్యశాఖల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఈమధ్య కడప, కర్నూలు జిల్లాలలో విస్తృతంగా పర్యటించారు. కడపలో రూ. 1,19,848.78 న. పై. ల రొక్కాన్ని ఆయనకు సమర్పించారు. జిల్లా పరిషత్తు ఉద్యోగులు. ప్రావిడెంటు ఫండుకుజమఅయిన మొత్తాలను రూ 60,000ల మేరకు రక్షణ శాఖల్లకు మదుపు పెట్టారు.

కడప రక్షణ కమిటీ రూ 12,568.50 న. పై.లు సేకరించింది, సమితుల అధ్యక్షులు తదితరులు దాదాపు రూ 20.5568ల మొత్తం సమర్పించారు. కడప భారత్ సేవక్ సమాజ్ కన్వీనరు శ్రీ ఆర్. నారాయణరెడ్డి సమాజం పేకరించిన మొత్తాల తొలి కామతగా రు 5,116లుసమర్పించారు ప్రణాళికామంత్రి కడప జిల్లాలో పర్యటించిన సందర్భములో సుమారు రూ. 2,18,555ల రొక్కం. దాదాపు రు 4,000లు ఖరీదు చేసే పట్లు ఇతర బంగారు ఆభరణాలు విరాళముగా లభించాయి.

కర్నూలు జిల్లాలో 1578.57 గ్రాముల బంగారం రూ 8,16,153.75న. పై.ల రొక్కం సేకరించబడింది కర్నూలు, నంద్యాల. ఆదోని డివిజన్లలో రూ 8,02.961.54 న. పై.ల రొక్కం, 252.7 గ్రాముల బంగారం. 2 ఉంగరాలు, సమర్పించారు. కర్నూలు జిల్లా పర్యటన సందర్భంలో కలెక్టరు జిల్లా రక్షణకమిటి అధ్యక్షుడు రూ 1,54.053.69ల రొక్కం. ఒక ఉంగరం సమర్పించారు. వీటితో కలుపుకొని రొక్కం విరాళాలు రూ 15,73.168.98లకూ, బంగారం విరాళాలు 1830.64 గ్రాములకు పెరిగాయి రూ 15.73.168 98ల రొక్కంలో నుంచి రూ 7,57,015 28ల మొత్తాన్ని యీ పర్యటన సందర్భంలో మంత్రికి సమర్పించడం జరిగింది.

శుభకృత్ సం॥ మాఘ బ॥ పంచమి తె 5-7 హస్త వ 1-18 రా వ 10-12 మె॥ 12.0 వరకు (శాలివాహన శకము: 24-11-1884) 18-2-1968 బుధవారము

" కీడాడిన మే లాడుచుఁ
దాడన మొనరించెనేని
దరహాసముతో నీడం
బోదును క్రోధోత్పీడ
వొరయ దెప్పుడు ను
మ దీ య హృ ద
యమున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 ఫిబ్రవరి 1968

బుధవారము

కమ్యూనిస్టు పార్టీ సమావేశాలు

—(0)—

కొత్తఢిల్లీలో జరిగిన అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ సమావేశాలను గూర్చిన వివరాలు పత్రికలలో ప్రకటితమైనవి. కామ్రేడ్ శ్రీపాద డాంగేగారు బిరోపా కమ్యూనిస్టు రాజ్యాలలో తీర్థయాత్రలు గావించి వచ్చిన తరువాత జరుగు సమావేశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నదని చెప్పవలసినపనిలేదు. ఈకమ్యూనిస్టు కేంద్రాల సందర్శన సందర్భములో వారి చర్చలు యేయే ధోరణిలో జరిగినవో మనకు స్పష్టముగా తెలియదు. పార్టీ సభ్యులకు తమ పర్యటన విశేషాలను శ్రీడాంగే వివరించియుందురు. ఇతర విషయాలలో యెట్లున్నప్పటికిని కనీసము మన దేశము దురాక్రమణకు గురియైన విషయములో శ్రీపాద డాంగేగారు యేయే దేశములకు వెళ్ళిరో, యేయే తీర్థములందు గ్రుంకులిడినారో, యేయే అభిప్రాయాలను వినినారో భారత ప్రజలకు కొంత తెలిపిన బాగుండెడిది. కాని కామ్రేడుల స్వభావములు, విధానాలు యిందుకు వ్యతిరేకమైనవి. కమ్యూనిస్టేతరులకు వారి రహస్యాలు తెలియుట అసాధ్యమైన, అసంభవమైన సంగతి.

గుడ్డిలో మెల్ల యన్నట్లుగా ఒకందుకు మాత్రము మనము సంతోషించవలసి యున్నది. శ్రీపాద డాంగేగారు తన పార్టీలో యెదురు తిరిగి చైనా లాబీ సభ్యులను ధైర్యముగా యెదుర్కొని మొత్తము మీద ఒక నిధముగ తమపార్టీచేత, యేకగ్రీవముగాగాకపోయినను, అధికసంఖ్యాకుల చేతనైనను చైనా చేసిన దురాక్రమణను ఖండింపజేసినారు. ఇంత వరకు సంతోషించ వలసినదే; ఎందుకనగా కమ్యూనిస్టుపార్టీ చరిత్రలో యిది వింత సంఘటన. అయితే ప్రస్తుతప్రపంచ కమ్యూనిస్టు పార్టీలోని అంతఃకలహాలు యిందుకు కారణమై యుండవచ్చును. చైనాకు రష్యాతోడ్పాటు లేనందు వలననే భారత కామ్రేడులు మాత్రమైనను ఆలోచించి, ఆలోచించి అతిప్రయాసతో మాటల మట్టుకైనను చైనా దురాక్రమణను ఖండించివారు. అయితే, దేశరక్షణ కృషికి వీరు చేతలలో చేసిన సహకారముయేమియును కనుపించుటలేదు. తిరిగి ఢిల్లీలో యిప్పటి సమావేశమునకైనా దురాక్రమణను మరొకమారు వీరు ఖండించగల రనుటలో సంశయము లేదు. ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలలో అత్యధిక సంఖ్యాకులు యీ దురాక్రమణను ఖండించినారు. భారత కమ్యూనిస్టుపార్టీ అధికారపక్షము యీ కమ్యూనిస్టుపార్టీలను అనుసరించుచున్నది.

అధికారపక్షము తీర్మానము యిట్లుండగా చైనా లాబీవారు తమ చర్యలను సాగించుచునే యున్నారు. వీరిలో కొందరు నిర్బంధములో నున్నప్పటికిని అనేకులు యింకా తమ కార్యకలాపాలను యథావిధిగా సాగించుచునేయున్నట్లు సమాచార మందుచున్నది. అసలు యీకమ్యూనిస్టు పార్టీలో చైనా లాబీసభ్యుల సంఖ్య యెంత? యేయే రాష్ట్రాలలో వీరి ప్రాబల్యమున్నది? కనీసము వారి అధికారపక్షము గావించిన తీర్మానమునైనను వీరు యెంత వరకు అమలు చేయుచున్నారు? ఈ తీర్మానమును చైనా లాబీ సభ్యులు తమ చర్యలద్వారా వ్యతిరేకించుచున్నారా? అట్లయినచో అధికార పక్షము వారిని నిరోధించుటకు తీసుకొనుచున్న చర్యలేమిటి? అను ప్రశ్నలు ప్రజాసామాన్యానికి సహజముగా ఉత్పన్న మగుచున్నవి. ఈ ప్రశ్నలకు సమాధానము చెప్పవలసిన బాధ్యత అధికారపక్షము మీదనున్నది. చైనా దురాక్రమణను ఖండించుచు తీర్మానము చేసి చేతులుముడుచుకొని కూర్చున్నంత మాత్రాన జాతీయ ప్రయోజనాలు వెరవేరవు.

గడచిన వారము మేమొక సంపాదకీయములో వివరించినట్లుగా బెంగాల్ కమ్యూనిస్టు పార్టీలో నూటికి యెనుబదిమంది చైనా సానుభూతి పరులని తెలియుచున్నది. ఆంధ్రలో చాలమంది చైనాలాబీసభ్యులనిగూడ తెలియుచున్నది. పంజాబు, అస్సాం మొదలగుప్రాంతాలలో కమ్యూనిస్టు పార్టీలోని చైనా లాబీసభ్యులు దేశవ్యతిరేక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నట్టుగా గడచిన కొద్ది రోజులలో బయటపడినది. ఈ చైనా లాబీసభ్యులను అరికట్టుటకై అధికారపక్షము యేకొంచమైనను ప్రయత్నించుచున్నదా యను ప్రశ్న దేశశ్రేయస్సును కోరు ప్రతియొకరికిని కలుగుచున్నది. ఈ కమ్యూనిస్టు పార్టీలో చైనా సానుభూతి పరులు. రష్యాసానుభూతిపరులు ఉన్నారుగాని స్వదేశమైనభారత దేశముయొక్క క్షేమమును కోరువారు యెవరైనా ఉన్నారా అను ప్రశ్నకు మాకు సంతృప్తికరమైన సమాధానము దొరుకుటలేదు. భారత కమ్యూనిస్టులారా! మీరు యేనాటికైనను ఆత్మపరీక్ష చేసుకొనగలరా మీకు యెన్నటికైనను జ్ఞానోదయము కలుగగలదా కాలమే యిందుకు సమాధానమును చెప్పవలసియున్నది.

గుజరాత్ రాష్ట్రంలో తపతీ నదిపై ప్రాజెక్టు

అహ్మదాబాద్, ఫిబ్ర 12

మూడవ ప్రణాళికాకాలంలో ఉకాయే ప్రాజెక్టు నిర్మాణానికి గుజరాత్ ప్రభుత్వం ఆమోదం తెల్పింది.

ఈ ప్రాజెక్టుపై రు.6120.02 లక్షల ఖర్చు చేయబడుతుంది. ఇది సూరత్ జిల్లాలో తపతి నదిపై నిర్మింపబడుతుంది.

ఉకాయే ప్రాజెక్టు డాము నిర్మాణానికయి రు.8889.28లక్షలు ప్రధాన కాలువలు వానికాల త్రవ్వకానికై రు.1186.28లక్షలు విద్యుదుత్పత్తి పరికరాల ఏర్పాటుకు రు. 1144.48లక్షలు ఖర్చు చేయబడుతవి. ఈ డాము ఎత్తు 219 అడుగులు ఉంటుంది ఈప్రాజెక్టు ఎడమకాలువపై 8 లక్షల ఎకరాలు కుడికాలువపై 2.31 లక్షల ఎకరాలు పేద్యంలోకి తేబడుతుంది. యిక యీ ప్రాజెక్టు క్రింద 180మే 1లో వాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయబడుతుంది.

సున్నిత యంత్రపరికరాల తయారీ

పనివారికి చండీగర్‌లో శిక్షణ కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్ర 13

సున్నిత యంత్రపరికరాల తయారీ పనివారికి శిక్షణనిచ్చే నిమిత్తం చండీగర్‌లో వెలకొల్పబడనున్న ఇండియా-స్విస్ శిక్షణ కేంద్రము 1968 ఆగస్టు మాసం నుంచి పని ప్రారంభించగలదని ఆశించబడుతోంది. కేంద్రీ శాస్త్రీయ పరికరాల సంస్థ జ్యూరిచ్‌లోని సాంకేతిక సహాయక స్విట్జర్లాండ్ ఫౌండేషన్ సంస్థ కలిసి ఒక సంయుక్త పథకంక్రింద ఈ శిక్షణ కేంద్రం ఏర్పాటుచేయబడుతోంది.

ఈ కేంద్రంలో శిక్షణనిచ్చే నిమిత్తం ప్రారంభంలో ఏడాదికి 85 మందిని మాత్రమే చేర్చుకొంటారు. ఈకేంద్రం నిర్వహణకు అయ్యే ఖర్చు మొత్తము శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన సంఘం భరిస్తుంది.శిక్షణార్థులకు స్టైపండ్లు ఇవ్వడం కూడా ఈ సంఘము స్విట్జర్లాండునుంచి వచ్చేసిబ్బందికి వివిధ సౌకర్యాలుకలుగ జేస్తుంది. భారతదేశములో శాస్త్రీయ, సాంకేతిక విద్య, పరిశోధన, పరిశ్రమల రంగంలోఅత్యవసరంగా కావలసివున్న సున్నితమైన యంత్ర పరికరాల తయారీ పనివారికి శిక్షణనిచ్చి అత్యంతఉత్తమ నైపుణ్యం గలవారినిగా రూపొందించే నిమిత్తం ఈ కేంద్రం నెలకొల్పబడుతోంది. ఈ కేంద్రంలో పనివారికి మూడు సంవత్సరాల శిక్షణకోర్సునిర్వహించేందుకుగాను సాంకేతిక సహాయక స్విట్జర్లాండు ఫౌండేషన్ సంస్థ 8 మంది నిపుణులనుపంపుతునది.వీరు ఈకేంద్రంలో అయిదారు సంవత్సరాలపాటుఉంటారు. ఈ కేంద్రానికి ఒక ప్రిన్సిపాలును, బోధకులను పంపడమేకాకుండా ఈ సంస్థ రూ.16 లక్షలకుపైచిలుకు విలువ చేసే యంత్రపరికరాలు, ఇతర వర్క్‌షాపు సామగ్రులు అందచేస్తున్నది.

'జాతీయ విస్తరణ'పై చైనా ఆసక్తి ఉద్దేశాలు

జపాన్ పత్రిక వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 12

టోకియోలో ప్రచురించబడిన "జపాన్ టైమ్సు" అనే ఒకదినపత్రిక భారతదేశంపై చైనావారి దురాక్రమణ ముందుగానిర్ణయించి తీసుకొన్న చర్య అనీ మొత్తం ఆసియాలో పెద్ద శక్తిమంతమయిన దేశంగా కమ్యూనిస్టు చైనా ప్రముఖపాత్ర వహించాలనినిర్ణయించుకొన్నదనీ వ్రాసింది.

పెకింగ్ విదేశీ విధానము యొక్క ప్రాథమిక అంశాలను వివరిస్తూ యీ పత్రికసంపాదకీయంలో అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రముఖపాత్ర వహించాలని కమ్యూనిస్టు చైనా కాంక్షిస్తోందనీ కమ్యూనిస్టు చైనా కమ్యూనిజాన్ని తన అధికారం విస్తరింపచెయ్యడానికి ఒక సాధనముగా ఉపయోగించేందుకు సిద్ధంగా ఉన్నదనీ కూడా వ్రాసింది.

గంగాధర సమితిలో రక్షణనిధి వసూళ్ళు

కరీంనగర్, ఫిబ్ర 12

కరీంనగర్ జిల్లా గంగాధర పంచాయతీ సమితి తరపున జాతీయ రక్షణ నిధికి రూ. 88,620-15 న. పై. లు నగదు, 44.66 గ్రాముల బంగారము విరాళంగా సమర్పించబడినది.

గ్రామీణ వాలంటీర్ శిక్షణ శిబిరం

జఫర్‌గడ గ్రామంలో నిర్వహణ

వరంగల్, ఫిబ్ర 12

వరంగల్ తాలూకా జఫర్‌గడ గ్రామంలోఈ నెల 1వ తేదీనుంచి 4వ తేదీ వరకు నాలుగు రోజులపాటు గ్రామీణ వాలంటీర్ శిక్షణ శిబిరం నిర్వహించబడినది. గ్రామపంచాయతీ అధ్యక్షులు శ్రీ పల్లా రాజమౌళి శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. వర్ధన్నపేట సమితి బి.డి.వో. శ్రీ ప్రభాకరరావు, డా॥ రవింద్రారెడ్డి ప్రభృతులు శిబిరం ప్రారంభోత్సవ సభలో ప్రసంగించారు. పరివర గ్రామాలకు చెందిన 25 మంది యువకులుశిబిరం శిక్షణ యివ్వబడినది. శిక్షణ శిబిరం జరిగిన కాలంలో ఈ యువకులు శరీర శిక్షణ, శ్రమదానం మొదలైన కార్యక్రమాలలో పాల్గొన్నారు.సాంస్కృతిక ప్రదర్శనాలు నిర్వహించబడ్డాయి. స్థానిక హైస్కూలు హెడ్మాస్టర్ బ్లాక్ నిర్వహణాధికారులు శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి ఎం.ఎల్.ఏ. శ్రీ యస్, రామకిషన్ రావు ప్రభృతులు శిబిరంలో శిక్షణ పొందవచ్చినవారిని ఉద్దేశించి వుపన్యసించారు. గ్రామపంచాయతీ; శ్రీ బి. సత్యం శ్రీ పి.లింగాచార్యులు, శ్రీ యాదగిరిస్వామి శిబిరం కార్యకలాపాలనిర్వహణకుతోడ్పడ్డారు-దళాధిపతి శ్రీ కె. నర్సయ్య వందన సమర్పణతో శిబిర కార్యక్రమాలు ముగిశాయి.

చైనాతో వివాదం ఇప్పట్లో ముగిసేదికాదు

గ్రీక్ పత్రికావిలేఖరులకు ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

ఇండియా - చైనా వివాదము ఇప్పట్లో ముగిసేదికాదని పండ్లకొలది కొనసాగవచ్చని ప్రధాని నెహ్రూ తెలిపారు.

కింగ్‌పాల్ పెంటవచ్చిన గ్రీక్ పత్రికా ప్రతినిధులకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధానినెహ్రూ పరిహద్దులలో పోరాటము ప్రస్తుతము ఆగిపోయినా ఇరువైపుల వివాదము యథాస్థితిలోనే ఉన్నదని ఇది కేవలం సరిహద్దు వివాదముగా తాము భావించడములేదని తెలిపారు.

రష్యా-చైనా మధ్య విభేదాలు తీవ్రతరమవుతున్నాయనేతాము భావిస్తున్నామన్నారు ప్రధాని నెహ్రూ. నేటి ప్రపంచానికి సహజీవనం వినా మరో మార్గము లేదనిగూడా సూచించారు వీరు.

కుటుంబనియంత్రణ కార్యక్రమాలు అనవసరం

రష్యన్ ప్రతినిధి అభిప్రాయం

న్యూయార్క్, ఫిబ్రవరి 12

కుటుంబనియంత్రణ కార్యక్రమాల అవసరం లేకుండానే ప్రపంచజనాభా తగ్గగలదని సోవియట్ యూనియన్ అభిప్రాయపడుతున్నది.

సమితి జనాభా కమిషన్ సమావేశములో సోవియట్ ప్రతినిధి విటల్ పోడ్యాచిక్ మాట్లాడుతూ ప్రపంచజనాభా ఎంత తగ్గగలదో ఎప్పుడు తగ్గగలదో నిక్కచ్చిగా తేల్చిచెప్పడము కష్టము కాని కుటుంబ నియంత్రణ కార్యక్రమాలద్వారా జనాభాను అదుపుచేయ ప్రయత్నించడం మాత్రం సరికాదని అన్నారు. ప్రపంచజనాభా తగ్గి తీరగలదని చెప్పారు.

భారత ప్రతినిధి ఎ.బి. భద్రంకర్ భారతదేశములో కుటుంబనియంత్రణ అవసర చర్యగా కాక సాంఘిక విధానముగా అనుసరింపబడుతున్నదన్నారు.

పిల్లలు త్వర త్వరగా కాక ఎక్కువ వ్యవధితో పుట్టడమువల్ల తల్లుల ఆరోగ్యము బాగుండగలదని కుటుంబ ఆర్థికపరిస్థితిగూడా చెడిపోదని అభిప్రాయపడినారు వీరు.

హైదరాబాదు- మిర్యాలగూడా మధ్య ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు

హైదరాబాదు, ఫిబ్ర 12

ఆర్ టి.సి. పంథ మిర్యాలగూడా నుంచి హైదరాబాదుకు ఒక ఎక్స్‌ప్రెస్ సర్వీసును యేర్పాటు చేసింది.

ఎక్స్‌ప్రెస్ బస్సు హైదరాబాదు నుంచి ఉదయం 8-30లకు బయలుదేరి మధ్యాహ్నం 12-5లకు మిర్యాలగూడాకు చేరుతుంది. సాయంత్రం 6-30 లకు మిర్యాలగూడా నుంచి బయలుదేరి అదిరాత్రి 9-5లకు హైదరాబాదుకు చేరుతుంది.

ప్రభుత్వం టీచర్ల రిక్రూటింగుమెంటును ఆపాలి

విద్యాశాఖ డైరెక్టర్ కోరిన మేరకు ధనాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 12

62-63విద్యాసంవత్సరంలోనిర్బంధ విద్యా పథకం క్రింద నియమితులైన ఉపాధ్యాయుల్లో సగంమందిని అనగా 1600 మందిని ఆత్యయిక పరిస్థితుల దృష్ట్యా తొలగించాలని ప్రభుత్వము తీసుకున్న నిర్ణయంపై వచ్చిన అసంతృప్తిని తొలగించేందుకు, టీచర్ల రిక్రూటింగుమెంటును ఆపేందుకు ప్రభుత్వం 20 లక్షల ధనాన్ని మంజూరు చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ చేసిన ప్రతిపాదనను మన్నించి ధనాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ శాసనమండలి సభ్యులు శ్రీయుతులు పి. శ్రీరామమూర్తి, యస్. రామకృష్ణయ్య, సి. పౌచ్. లక్ష్మయ్యగార్లు సంయుక్తంగా నేడొక ప్రకటనచేశారు.

వారి ప్రకటనలో యిలా వున్నది:- 62-63 విద్యా సంవత్సరంలో నిర్బంధ విద్యా పథకం క్రింద నియమితులైన ఉపాధ్యాయుల్లో సగంమందిని అనగా 1600 మందిని ఆత్యయిక పరిస్థితుల దృష్ట్యా తొలగించాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనమ్మతిగా మాతోసహా ఆరుగురు శాసనమండలి సభ్యులు గత శాసనమండలి సమావేశములో "వాకౌటు" చేసిన విషయ మందరికి గివనే. తర్వాత మేము చేసిన ప్రకటన ద్వారా విద్యారంగంలోని ఇతర దుబారాను తగ్గించియా, హైస్కూళ్లను హయ్యర్ సెకండరీగా మార్చుట, మూడవ తరగతినుండి ఇంగ్లీషు లోధపా ప్రారంభంలాటి పథకాలను మానుకొనుట ద్వారానూ పొదుపుచేసి జాతికి ప్రాణప్రదమైన నిర్బంధ విద్యా పథకాన్ని కొనసాగించాల్సినదేనని తెల్పియున్నాము.

అయినా ప్రభుత్వంటీచర్ల రిక్రూటింగుమెంటు ఉత్తర్వులను నిలిపివేయలేదు. సమితులు, పరిషత్తులు యీ ఉత్తర్వులను అమలు జరపలేకపోయినై. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు, కృష్ణా జిల్లా పరిషత్తు, అనేక పంచాయతీ సమితులు ఈ ఉత్తర్వులను ఉపసంహరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానాలు చేసినై. కేంద్ర ప్రభుత్వంకూడ విద్యారంగంలో కోత నిర్బంధ విద్యా పథకానికి వర్తింపజేయరాదని యిటీవలమాత్ర ప్రకటించింది.

కాబట్టి ప్రభుత్వం విద్యామంత్రిత్వ శాఖపైచివరిమాటగమనించేవిద్యాశాఖ డైరెక్టర్ సలహాను కోరి యుండవలసు. టీచర్ల రిక్రూటింగుమెంటుమ అవడానికి 20 లక్షల ధనాన్ని కేటాయించమని వారు ప్రభుత్వాన్ని కోరినట్లు పత్రికల్లో వార్త వచ్చింది. (6-2-68 ఎక్స్‌ప్రెస్) ఈ 20 లక్షలు 1600 మంది టీచర్లకు ఒక సంవత్సరానికయ్యే ఖర్చు. కాని వీరికి 62 డిశంబరు ఆఖరువరకు జీతాలివ్వబడినాయి. 63 జూన్ వరకు 8 లక్షలు మాత్రమే వీరి జీతాలకు ఖర్చు అవుతుంది. అందువల్ల అవసరమైన ధనాన్ని ప్రభుత్వం వెంటనే మంజూరుచేసి టీచర్ల రిక్రూటింగుమెంటు ఆపాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము".

ఇరాక్ విప్లవం శుభపరిణామమే

కువైత్ పాలకుని ప్రకటన

బొంబాయి, ఫిబ్ర 12

ఇరాక్‌లో కొనసాగిన ప్రభుత్వ నిర్మూలన శుభపరిణామమేనని ఇరాక్ చరిత్రలో ఇకక్రొత్త ఘట్టం ప్రారంభం కాగలదనికువైత్ అమీర్ షేక్ అబ్దుల్లా ఎస్ సలిమ్ అల్ సబాతెలిపారు. ఇరాక్ కొత్త ప్రభుత్వాన్ని తమ ప్రభుత్వం గుర్తించినభిశంసదనలతెలిపిందనిగూడా చెప్పారు.

డబుల్ డెక్కర్‌లలో నిలబడే ప్రయాణీకులకు అనుమతి

హైదరాబాదు, ఫిబ్ర 12

డబుల్ డెకర్ బస్సులలోని క్రింది అంతస్తులో సీట్లు భర్తీఅయిన మీదట నిలబడి ప్రయాణం చేయకోరు 8 మంది ప్రయాణీకులకు మాత్రము వాటిలో ప్రవేశం కల్పించుటకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిశ్చయించింది. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వస్తుంది ఈ యేర్పాటువల్ల రద్దీ వేళలందు బస్సుప్రయాణీకులు కొంత విసులు జాటు యేర్పడుటయేగాక ప్రయాణీకుల రద్దీని తగ్గించుటకు విశేషర్పడగలదని భావించబడుచున్నది. నిలబడి ప్రయాణం చేయుటకై డబుల్ డెకర్లలో ప్రవేశించుటకు 8 మందికి మించి అనుమతి యివ్వటం క్షేమకరం కాదని చెప్పబడుచున్నది. పైసంఖ్యకు మించి బస్సులలోని క్రిందిఅంతస్తులో నిలబడి ప్రయాణం చేయుటకు అనుమతియివ్వవలసిందని బస్సు నిర్వాహకులమ పత్రికలేయవద్దని బస్సుప్రయాణీకులకు ఆర్. టి. సి. పంథ విజ్ఞప్తి చేసింది.

లఘు పరిశ్రమలకై యంత్ర సామగ్రి

జపాన్-పశ్చిమ జర్మనీలనుండి దిగుమతి కార్పొరేషన్ కృషి

బొంబాయి, ఫిబ్రవరి 12

కిరాయా కొనుగోలు పద్ధతిపై లఘు పరిశ్రమలకు యంత్రాల సరఫరా చేయడానికై జపాన్‌నుండి యంత్రసామగ్రి దిగుమతికి మరింత "యస్" పరపతి సౌకర్యాన్ని కల్పించే విషయమై జాతీయ లఘు పరిశ్రమల కార్పొరేషన్ జపాన్ ప్రభుత్వంతో సంప్రదిస్తున్నదని ఈ కార్పొరేషన్ చైర్‌మెన్ సి. ఆర్. సుందరం తెలిపారు.

అఖిలభారత ఉత్పత్తిదారుల సంస్థ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సుందరం కార్పొరేషన్‌కు ఆలాట్ చేయబడిన డాలర్ స్టెర్లింగ్ యస్ పరపతి పూర్తి అయినందున కార్పొరేషన్ అద్దె కొనుగోలు పద్ధతిపై యంత్రసామగ్రి దిగుమతికి దరఖాస్తుల తీసుకొనడాన్ని ఆపివేసిందన్నారు.

జపాన్ ప్రభుత్వం అదనపు రుణానికై జరుపుతున్న సంప్రదింపులు ఫలప్రదం కాగలవని శ్రీ సుందరం మరొకమారు తెలిపారు. ఇదేవిధంగా కార్పొరేషన్ పశ్చిమ జర్మనీ ప్రభుత్వంతో రుణానికై సంప్రదించనున్నదని ఇక యునైటెడ్ స్టేట్సునుండి పొందే డబ్బుతో ఆ దేశంలో వే సామాగ్రిని గొనాలనే షరతు ఉన్నందున యు. ఎస్. నుండి ఎక్కువ పరపతిని ఆశించడం అనుకూలమైన పద్ధతి కాలోదని భావిస్తున్నామన్నారు.

ఆయుర్వేద పరిశోధనా కేంద్రాలు

ప్రభుత్వ సహాయముతో నడపాలని శ్రీ నార్లసూచన

విజయవాడ, ఫిబ్రవరి12

శ్రీ హనుమంతరాయ గ్రంథాలయములో ఈ మధ్య జరిగిన డా. వై. సూర్యనారాయణరావుగారి సన్మాన సభకు ప్రారంభోత్సవముజరిపినఆంధ్ర జ్యోతి పత్రికా సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు ఆయుర్వేద పద్ధతులు ఎంత ప్రజారంజకమైనవైనా, తగినరీతి పరిశోధన అవసరమని, వ్యక్తులు, ఆనాధిశాల సంస్థలు యీ పరిశోధనలు సాగించుట సాధ్యముకాదు గనుక ప్రభుత్వ సహాయము అవసరమని. సభీభావములో బోర్డు ద్వారా ప్రభుత్వమును కోరవచ్చునని పట్టిష్టమైన కార్యక్రమానికి ప్రభుత్వతోడ్పాటు వుంటుందని. వివిధ విషయములపై సలహాలిచ్చారు. డా. వై. సూర్యనారాయణరావు గారు ఆంధ్ర ఆయుర్వేద బోర్డుకు అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భములో సన్మాన సభను ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ఏర్పరిచింది.సభకు డా. యం. యస్. చక్రవర్తి అధ్యక్షత వహించారు. మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజు మోహన్- శ్రీ సూర్యనారాయణరావుగార్ని పుష్పమాలాలంకృతులను చేసి, నూతన వస్త్రములు, కాశ్మీరు శాలువా బహుకరించి, స్వాగత పత్రము సమర్పించారు. ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి 57 శాఖా సంస్థల ప్రతినిధులు పుష్పమాలలు సమర్పించి శుభాశంసలు తెలియజేశారు.

ఆయుర్వేదాచార్య డా. శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు మాట్లాడుతు శ్రీ సూర్యనారాయణరావుగారిని అభినందించారు. బోర్డు నిర్ణయించిన నిలబడ్ వైద్యుల స్థాయికి మించివున్నదని. దానిని క్రమ పరుచుట అవసరమని చెప్పారు. శ్రీయుతులు చందు సుబ్బారావు, తేళ్లమూర్తుల గురుబాధం, కె. విష్ణువర్ధనరావు. నిరిపురపు సేతు మాధవరావు, తానింకి వెంకటరత్నం, అవనిగడ్డ నాగభూషణం, పుల్లాపంతుల గవరయ్య పరితులు-సంభాషించారు.

సన్మానితులు ఉచితరీతిన సమాధానము చెప్పుతూ, తమ కృతజ్ఞతల వెల్లడించారు.

రక్షణనిధి సేకరణకు దిర్శించర్లలో నాటక ప్రదర్శనం

హుజూర్‌నగర్, ఫిబ్ర 12

నల్లగొండజిల్లా హుజూర్‌నగర్ తాలూకా "దిర్శించర్ల" గ్రామంలో జాతీయ రక్షణనిధి సహాయార్థము పల్లెపడుచు అను సాంఘిక నాటకము ఇటీవల ప్రదర్శించబడినది.దీనిద్వారా వచ్చిన 160 రూపాయలు జాతీయ రక్షణ నిధికి అమ కట్టుటకు యేర్పాట్లు జరిగినట్లు తెలుస్తున్నది.

ఉపాధ్యాయుల సమస్యలపై రాయబారం

శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రకటన

విజయవాడ, ఫిబ్ర 12

శాసనమండలి సభ్యులు శ్రీ పి. శ్రీరామమూర్తిగారిలా ప్రకటిస్తున్నారు:

ఉపాధ్యాయుల జీతాలకు సంబంధించిన కొన్ని సమస్యలు 1956నుండే పరిష్కారం కాలేదు. వర్ష ఋతువు, శీతాకాల శాసనమండలి సమావేశాలలో వీటిపై విద్యాశాఖ అధికార్లతో రాయబారం జరిపి చర్చించడం జరిగింది. మరల ఈనెల 4, 5 తేదీల్లో హైదరాబాద్ వెళ్ళి సమస్యల పరిష్కారము



హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం ఫిబ్రవరి 13

ఉ॥ 6-30 సుప్రభాత్: 6-35 భక్తిరంజని. (విజయవాడ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 విజయవాడ వలె, 7 30 దేశభక్తి పాటలు. 7-45 బాలికోవార్, పరోక్ గుండాని బృందం, మానరీఖరే 8-00 అం.వా. 8-15 విజయవాడవలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడ నుండి రిలే). 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ). 1-30 లలిత సంగీత్, 1-40 హిందీ, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ విలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ విలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 ఉర్దూలో కదంబ కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 ఉ-వా, 7-45 రాగం, తానం, పల్లవి, (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతము, 8-45 హవుస్ మహమ్మద్, 8-55 ఢిల్లీ నుండి రిలే, 9-00 అం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 అఖిల భారత రూపక కార్యక్రమము, (మద్రాస్ నుండి రిలే), 10-00 ఎస్. ఎ. మహమ్మద్ కర్: ఖయాల్, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు—బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 6-45 వార్తాసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె, 9.00 వార్తాసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె. 12-10 విశ్వ: విద్యార్థులకు, 12-30 హైదరాబాదు ఎ వలె, 1-00 వి. జయమణి, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వి. జయమణి, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7.30 మనకర్తవ్యము. ప్రసంగము, 7-45 హైదరాబాద్ ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీ (350 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 పేట విశేషం, 7-30 చల్లపల్లి కృష్ణమూర్తి, 8-00 అం-వా. 8-15 ఎస్. ఎస్. శ్రీనివాస్: వేణువు, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 భారత దేశము: వైవాభూతము రూపకము, 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాద్ నుండి రిలే). 1-00 చల్లపల్లి కృష్ణమూర్తి. 1-30 మడిమూల, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2.00 వార్తాసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6 20 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము, (హైదరాబాద్ నుండి రిలే). 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలిత సంగీతం: 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 అఖిల భారత రూపకకార్యక్రమము (తెలుగు)

హైదరాబాదు సిటి స్మాల్ కాజు కోర్టు

చీఫ్ జడ్జి వారి ఎదుట

I. A. Of 1962

in

O. S. No. 482 Of 1962

శ్రీ నిరాజుద్దీన్ అలి, తండ్రి శ్రీ అబులాలి, ముస్లిము 40 సం॥ వయస్సు వర్కాడు నౌకరీ, అడ్రసు, టూరిస్ బజారు, హైదరాబాదు } వాది (అర్జీదారు)

మరియు

శ్రీ మాదికుంట నరసారెడ్డి, తండ్రి హనుమంతరెడ్డి, కాపు 40 సం॥ వయస్సు, వ్యవసాయదారుడు, గగిల్ పూరు గ్రామం మేడ్చల్, కాలూకా, హైదరాబాదు జిల్లా. } ప్రతివాది

పై వ్యాజ్యములో ప్రతివాది శ్రీ మాదికుంట నరసారెడ్డి 9-10-62 తేదిన మరణించినందున, అతని వారసుదారులను వ్యాజ్యములో హాజరు పరచవలసియున్నది. లేటు శ్రీ నరసారెడ్డి వారసుదారులగు అతని భార్య శ్రీమతి లలితమ్మ అతని కుమారులు కుమార్తెలకు గార్డియనుగా వున్నది. పై వారసుదార్లు నోటీసు అంగీకరించినందున, కోర్టువారు యీ క్రింద నోటీసు వుత్తరువు చేసియున్నారు.

కోర్టువారుపై అర్జీని 30-2-69 తేదిన తీర్మానించుటకుగాను నిశ్చయించినారు కాబట్టి పై వ్యాజ్యమునందలి లేటు ప్రతివాది శ్రీ నరసారెడ్డి వారసుదార్లు, తరపున అతని భార్య శ్రీమతి లలితమ్మ పై తేదిన కోర్టు వారి ఎదుట ఖుద్దున గాని, లేక వకీలుద్వారా గాని హాజరు కావలసినది. ఇందుకు తప్పిన పై వ్యాజ్యము ఏకపక్షంగా విచారింపబడి తీర్మానంగా అడుపని తెలియచేయడమైనది.

హైదరాబాదు సిటిస్మాల్ కాజుకోర్టు,

చీఫ్ జడ్జి వారి వుత్తర్వు ప్రకారం పై నోటీసు యివ్వడమైనది.

తేది: 8-2-69. అప్పారావు కాల్ పట్ కర్ వాది తరపు అడ్వొకేటు.

అధికోత్పత్తి సాధన, పొదుపు- మనతక్షణ కర్తవ్యాలు

కేంద్రమంత్రి శ్రీమానూభాయిషా వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 12

రక్షణ పటిష్టతకూ, అధికోత్పత్తికి అవినాభావ సంబంధము ఉంది. అందువల్ల దేశరక్షణకు అవసరమైన వస్తువులను దేశంలోనే విశ్రాంతంగా పొదుపుగా ఉత్పత్తి చేయడము ప్రధాన కర్తవ్యం అని అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయిషా తెలిపారు. వారు అధికోత్పత్తి పొదుపు ఆవశ్యకతపై ఇంకా ఇలా వివరించారు:-

గత దశాబ్దములో భారతదేశంలో భారీ పరిశ్రమల అభివృద్ధికి పటిష్టమైన పునాది వేయబడింది. అనేక యంత్రనిర్మాణ పరిశ్రమలూ, యంత్ర పనిముట్లు, భారీ, మధ్య తరహా ఇంజనీరింగు పరిశ్రమలూ, రసాయనిక పరిశ్రమలూ దేశములో వెలకొల్పబడ్డాయి. ఈ పరిశ్రమలలో ఇప్పుడు దేశరక్షణకు అవసరమైన సాధనసామగ్రులను త్వరితముగా ఉత్పత్తి చేయడము అవసరము.

ఉదాహరణకు ఉన్నవస్త్రాలు రక్షణ దళాలకు చాలా అవసరం. అంటే పౌరఅవసరాలను తగ్గించుకుని రక్షణ దళాలకు ఉన్నివస్త్రాలు సరఫరా చేయాలన్నమాట. విదేశ మారక ద్రవ్యము ఇబ్బందులవల్ల, మనము పొదుపుగా ఉన్నవిధిగుపతి చేసుకోలేం. రక్షణ అవసరాలను తీర్చడానికి వీలుగా, ఉనివస్త్రాలు, అల్లికవస్తువుల ఉత్పత్తి పరిపిడిపద్ధతులను సవరించారు. వాటిధరలను అదుపులో పెట్టారు.

రాగి, తుత్తునాగం, సీసం-ఈ మొదలైనవాటితోపాటుకూడా ఆయుధాల ఉత్పత్తికి అవసరం. మన దైనందిన వాడుకకు అవసరమయ్యే సూలువస్త్రాలు, పాదరక్షలు మొదలైన వస్తువులనుగూడా రక్షణదళాలకు సంఘటనా చేయవలసి వుంది. దిగుమతులను తగ్గించడంవల్ల, మనదేశంలోనే వీటిఉత్పత్తి పెంపొందించుకోవలసివుంది.

ధరల స్థిరీకరణ

ఈ సందర్భంలో, నిత్యావసర వస్తువుల ధరలను స్థిరీకరించడం ముఖ్యమని చెప్పేనక్కరలేదు. ప్రస్తుత పరిస్థితిని సమాజంలో ఏవర్గమూ స్వలాభానికి ఎనియోగించుకోరాదు. అదృష్టవశాత్తు, యీ విషయములో వ్యాపారులూ, వాడకదార్లూ ప్రదర్శిస్తున్న ధోరణి ప్రోత్సాహకరముగా ఉంది. వ్యాపారులు తమ అంతరాత్మే నైతిక సూత్రాలకి బద్ధులు కావాలి. జాతీయ వ్యవహార పరిస్థితిని గుర్తించాలి సరసమైన ధరలు వసూలు చేయాలి. అలా జరగని పక్షములో ద్రవ్యోల్బణ ప్రమాదం ఏర్పడి రక్షణ సన్నాహాలకు దెబ్బ తగులవచ్చు. అలాగే, వాడకదార్లుకూడా తమ వాడకాన్ని తగ్గించాలి. మరీ అవసరమైతేనే సరుకులను కొనుగోలు చేయాలి.

ఈసందర్భములో ప్రభుత్వంకూడా రెండు విధులను నిర్వహించవలసి ఉంది. ఒకవైపున అత్యవసర వస్తువులు తగినంతగా సప్లయి అయ్యేటట్లు చూడాలి. మరోవైపు ప్రస్తుత పరిస్థితిని స్వీయలాభానికి వినియోగించుకునే సంఘ విద్రోహక శక్తులను ఒక కంటకనిపెడుతూ వారి ఆటలను కట్టించాలి. ఉదాహరణకు మూలవస్త్రాల విషయములో, అధిక సంఖ్యాకులు వాడుకకనే ముతకవస్త్రాల ఉత్పత్తిని పెంపొందించాలనీ సన్నవస్త్రాల ఉత్పత్తిని తగ్గించాలనీ నిర్ణయించబడింది. ధరలు పెరగకుండా నివారించేందుకు గాను, మూలవస్త్రాల మార్కెటింగుపై పర్యవేక్షణ ఉంటుంది.

ఇక పత్రాల సంపిణీ ముద్రించిన ధరలకే పత్రాలను విక్రయించే బాధ్యతను దౌకాణదారులకూ, వాడకందార్ల సహకార సంఘాలకూ అప్పగించాలి. దుకాణాల యజమానులుకూడా తమ వద్ద ఉన్న సరుకుల ధరపత్రాలను ప్రదర్శించాలి.

ధరల స్థిరీకరణ విధానము జయాపజయాలు ప్రజల సంకల్ప బలంపైన, సత్పీలలపైన ఆధారపడి ఉంటాయి. ప్రతి ఒక్కరూ సహకరించినప్పుడే, ఇట్టి విధానాలు సత్ఫలితాలనివ్వగలుగుతాయి.

అందువల్ల, అధికోత్పత్తి, పొదుపు- యివే మనసేటి ప్రధాన కర్తవ్యాలు.

ఎగుమతులను పెంపొందించి విదేశ మారక ద్రవ్యం ఆర్జించడం అవసరం. ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ఎగుమతుల పెరుగుదలకు యింకా హెచ్చు ప్రాముఖ్యం వుంది. అంటే మనం మన దైనందిన అవసరాలనూ తగ్గించుకుని, వాడకం తగ్గించి, ఎగుమతులను పెంపొందించేందుకు దోహదం చేయాలన్న మాట-

రక్షణావసరాలకూ, ఎగుమతులకూ వైరుధ్యం లేదు. మనం రెండింటికీ ఆత్యధిక ప్రాధాన్యమివ్వవలసిందే. మనం అత్యాగాలకు సిద్ధమై, పొదుపు చేసి, వాడకం తగ్గించి రక్షణావసరాలను తీర్చుతూ, ఎగుమతులను పెంపొందించాలి.

అదే దురాక్రమణ దారులపై విజయసిద్ధికి, ఆర్థికరంగములో ప్రగతి సాధనకూ రాచబాట. ఇందుకు ప్రతి ఒక్కరూ దోహదంకూర్చాలి. అంతిమ విజయమనదే.

తూర్పుగోదావరి జిల్లాలో రక్షణనిధి వసూళ్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

గత నెల 30వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని రక్షణ కమిటీలు, జాతీయ రక్షణ నిధికి మొత్తం రూ. 36,02,554-64లు, 6068.00 గ్రాముల బంగారం విరాళాలుగా సేకరించాయి.

మునిసిపల్ రక్షణకమిటీలు;- కాకినాడ రూ 4,60,873-12లు, 185.00 గ్రాముల బంగారం; సామర్లకోట రూ 47,000; అమలాపురం. రూ 1, 21,188-22లు, 207 గ్రాముల బంగారం; రామచంద్రాపురం. రూ60,674 31; ద్రాక్షారామరి రు 17,331-00; మండపేట రూ 57,345-05లు, 43 గ్రాముల బంగారం; పెద్దాపురం రూ 43,465.22లు. 10 గ్రాముల బంగారం; రాజమండ్రి రు 3,29, 519 56లు. 737 గ్రాముల బంగారం; తుని రూ 60,566.00లు 45 గ్రాముల బంగారం; పిఠాపురం. 42,949. 89లు, 29 గ్రాముల బంగారం.

బ్లాకు రక్షణ కమిటీలు:- రాయవరం రూ 2,05,708-40లు; 139 గ్రాముల బంగారం; కపిలేశ్వరపురం రూ 2,12,422,55లు, 27 గ్రాముల బంగారం; రామచంద్రాపురం రూ 1, 20,000-00 లు, 70 గ్రాముల బంగారం; దాజానగరం రూ 828,72-05 లు, 24 గ్రాముల బంగారం. కోరుకొండ, రూ 38.373 07లు, 142 గ్రాముల బంగారం, సీతానగరం రూ 26,403-29 లు, 2453 గ్రాముల బంగారం, రంపచోడవరం, రూ 12. 859-99లు 9 గ్రాములబంగారం, దేవీపట్నం రూ 2,198.00లు, 7 గ్రాముల బంగారం, కరప రూ 1,10,000.00లు 4 గ్రాముల బంగారం సామర్లకోట, రూ 31,682.00లు 150 గ్రాముల బంగారం, తాళ్ళరేవు రూ 64,595-00లు, 81 గ్రాముల బంగారం, పిఠాపురం రు 60,000-00లు, 81 గ్రాముల బంగారం, గొల్లప్రోలు రు 68,015 -73లు 107 గ్రాముల బంగారం, పెద్దాపురం రు 81,711-98లు 810 గ్రాముల బంగారం రంగంపేట రు54 617-12లు 94 గ్రాముల బంగారం ప్రత్తిపాడు. రు 84,159 84లు, 110 గ్రాముల బంగారం, సంకవరం రు33, 927-63లు, కోటనందూరు రు 84, 996-00లు, 32 గ్రాముల బంగారం తెండుపూడి రు 31,072.00లు 11 గ్రాముల బంగారం, కొత్తపేట 1,43,753-85లు, 160 గ్రాముల బంగారం, పుల్లేటికుర్రు రు 69,181-07లు 66 గ్రాముల బంగారం, రాజోలు రు 1,97,935.26లు 288 గ్రాముల బంగారం, నాగారం రు 1, 55,240-01లు 291 గ్రాముల బంగారము, ముమ్మిడివరం రు73,159-28లు 4 గ్రాముల బంగారం, అమలాపురం రు 60,413-78, అల్లవరం రు 69,677.39లు, 138 గ్రాముల బంగారం, భీమనపల్లి రు 105,782-84లు. అడ్డతీగల రు 8,564-83 లు 7 గ్రాముల బంగారం, రావులమంగి రు 3,145 18లు, 7 గ్రాముల బంగారం

చైనాలో క్షామదేవత విలయ తాండవం

చైనా భద్రతాశాఖ మాజీ ఉద్యోగి బయటపెట్టిన ఉదంతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

ఆస్ట్రేలియా తన 1962-63 గోధుమ పంటనుంచి 50 మిలియన్ల బుషళ్ళ గోధుమను చైనాకు విక్రయించినట్లు మెల్ బోరన్ నుంచి వచ్చిన వార్త తెలుపుతున్నది.

1949లో కమ్యూనిస్టుల పాలన రాక పూర్వం చైనాలో ఒక్కొక్కరికి యిస్తున్న ఆహారంకంటె యిప్పుడు 25 నుంచి 40 శాతం తక్కువ లభిస్తున్నదని పోషకాహార ప్రవీణులు అంచనా వేశారు.

కమ్యూనిస్టుపాలన క్రింద 1962 చైనా పాలకులకు నాల్గవ "గడ్డు" సంవత్సరం. అతిముఖ్యమైన ధాన్యపు గింజలే కాలిచాలకుండా లభిస్తున్నాయి. ఇతర ఆహార పరుకుల మాట చెప్పనే అవసరంలేదు.

స్టాక్ హోమ్‌లోని చైనారాయబారి కార్యాలయంలో మాజీ భద్రతా వ్యవహారాల ఉద్యోగి చౌపూ నివరించిన గాథలు చైనాలో ఆహారకొరత ఎంతతీవ్రంగా వున్నదో అర్థమౌతున్నది. పెకింగు పాలకుల విధానాలలో అసంతృప్తి చెందిన కిందటేడు ఆయన పశ్చిమదేశాల ఆశ్రయం కోరాడు.

చైనాలో ఆహారకొరతల గురించి స్టాక్‌హోమ్‌లోని చైనారాయబారి తమ కార్యాలయోద్యోగులకు చేసిన బోధను ఆయన వివరించారు. తనతో పాటు 17 మంది రాయబారి కార్యాలయ ఉద్యోగులు అప్రత్యేక సమావేశానికి హాజరైనారనీ, రాయబారి చేసిన బోధను వారందరూ అతి నిశ్శబ్దంగా విన్నారనీకూడ తెలియచేశారు.

చైనాలో ఆహారకొరతలు, ఆర్థిక ప్రతిష్టంభనలు తీవ్రమైన రాజకీయ సమస్యలకు దారితీశాయనీ, వాటి సంగతి పాలకులు చూస్తున్నారనీ, శ్వాంగంగ్, హూనాన్ రాష్ట్రాలు తీవ్ర క్షామానికి గురైనవనీ, కొద్దిపాటి కొట్లాటలుకూడ సంభవించాయనీ అయితే పాలకులు పరిస్థితిని అదుపులో పెట్టారనీ కూడ రాయబారి చెప్పారట.

చైనానుంచి హాంకాంగ్‌కు పారిపోయివస్తున్న శరణార్థులు చైనాకు పెద్ద సమస్యగా తయారైనారనీ, ఈ విషయాలు బయటకు పొక్కకుండా చూడాలనీ, తీవ్రమైన పొదుపరితనం పాటించాలనికూడ ఆయన ఉద్బోధించారట. అయితే అదితమకు కొత్త వార్త కాదనీ చైనానుంచి వస్తున్న శరణార్థులూ, కలవుమీద స్వదేశానికి వెళ్ళి తిరిగివచ్చినఉద్యోగులూ అక్కడి ఘోరపరిస్థితిని తమకు చెపుతూనే వున్నారనీ చౌపూ చెప్పారు.

ఇతర సంఘటనలు

ఒకరోజు సాయంకాలపు భోజన సమయంలో మాంసభక్ష్యాన్ని చూచి తమకార్యాలయంలో క్యాషియరుగా వున్న హుంగ్ చియాయుంగ్ "చైనాలో వేలికణువు అంత మాంసం ముక్క దొరకడమే దుర్లభమైపోయింది. అన్నారట. కలవుమీద స్వదేశానికి వెళ్ళి అప్పుడే ఆయన తిరిగి వచ్చాడు. చైనాలో ఒకఅద్దం కొనుక్కోడానికి దుకాణంముందు 2 గంటలు క్యూలో నిలబడవలసి వచ్చిన దనీ, తీరా తమవంతు వచ్చేసరికి అద్దాలు అయిపోయాయని దుకాణ యజమాని చెప్పాడనీ ఆయన చెప్పారు.

రాయబారి సతీమణి మళో సంఘటనను గురించి చెప్పిందట. 1961లో వారు కలవుపై స్వదేశానికి వెళ్ళినప్పుడు తాళం కప్ప కొనుక్కోడానికి తను, తనకుమార్తె 3 గంటలు క్యూలో నిలబడ్డామనీ, తీరా కొనుక్కున్న తాళం దారిలో పోయిందనీ అంతకుముందులేని చిల్లర దొంగతనాలు చైనాలో ఎక్కువైనాయనీ ఆమె చెప్పిందట.

వంటవాని విలాపం

స్టాక్ హోమ్‌లోని చైనా రాయబారి కార్యాలయ సిబ్బందికి వచ్చిన ఉత్తరాలు ప్రతిరోజూ అందరి ముందూ యివ్వడం అలవాటట. ఒకరోజున వంటమనిషి తన భార్య వ్రాసిన ఉత్తరం చదివి బావురుమన్నాడట. వరదలవల్ల పంటకొట్టుకుపోయినదనీ, తానూ, నలుగురుపిల్లలూ మాడుతున్నామనీ ఆమె తన భర్తకు వ్రాసిందట. ఆహారపు కూపన్లు వెంటనే పంపమన్నదట.

చైనా కమ్యూనిస్టుపార్టీ అధికారులకంటె రైతులకు, కార్మికులకూ తక్కువ ఆహారం యిచ్చేవారుట.

షాంగ్ హై తదితర నగరాలలో గుడ్లు, కోళ్ళు మచ్చుకైనా కన్పించవట. ఒకవేళ దొరికినా ధరలు విపరీతంగా వున్నాయట. కోడిగుడ్డు ఖరీదు రెండు రూపాయలు. కోడిపెట్ట ఖరీదు 16 రూపాయలు, ఇటీవల యీధరలు యింకా పెరిగాయట. ఆకు అలములిని బతకాలనీ, వాటికోసం అన్వేషణ ప్రారంభించాలనీ చైనా పాలకులు ఆదేశించారట.

తుపాకి కాల్పుల అభ్యాసం

హైదరాబాద్, ఫిబ్రవరి 12

భారత సైనికుల రెజిమెంటు, హైద్రాబాదు జిల్లా, మేడ్చల్ తాలుకాలోని పామిర్ పేట రేంజిలలో 1969 ఫిబ్రవరి 28వ తేదీ ఉ॥ 8 గంటల నుంచి సా॥ 4 గంటలవరకు తుపాకీ కాల్పుల అభ్యాసం జరుపుతుంది. ఈ సందర్భంగా ప్రయాణాన్ని ఖాళీచేయాల్సిన అవసరం లేదు. కాల్పుల సమయంలో ప్రమాద ప్రాంతములోకి మనుష్యులు, పశువులు రాకూడదు. యీ రేంజిలలో సైనికులు ఉపయోగించిన వస్తువులు యెవరూ కాజాలరాదు. పేలని గూటాలు కనిపించినయడల వాటిపద్దకు వెళ్లరాదు. అంతేకాక ఆ విషయాన్ని గ్రామాధికారులకు వెంటనే తెలియజేయాలి వారు దగ్గరిపోలీసుస్టేషనుకు తెలియజేస్తారు. పేలని గూటాలు చాలా ప్రమాదకరమైనవి. వాటిని కాకిందువ ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు. ఈ కాల్పుల అభ్యాసవల్ల వ్యక్తులకు కానీ, ఆస్తికి కానీ నష్టం ఏర్పడిన పక్షములో, పైనికులవెంట ఉండేరెవిన్యూ అధికారికి నష్టపరిహారార్థమై దరఖాస్తు చేయాలి నష్టం వాటిల్లిన తేదీనుంచి వారం రోజులలోపుగా అట్టి దరఖాస్తులను పంపాలి అతర్వాత అందే దరఖాస్తులు స్వీకరించబడవు.

సరిహద్దురేఖలో ఉన్న గ్రామాలు: ఉప్పరపల్లి, బొమ్మరసపేట, పొన్నాల్, శేఖవూర్, అంకిరెడ్డిపల్లి, గంధి నరసంపల్లి, జాజాగూడ, ఆర్జనపల్లి, యాద్గార్ పల్లి.

రక్తదానానికి అధికారిక కేంద్రాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

అవాంతర పరిస్థితికారణంగా జవానుల కొరకుఇచ్చే రక్తదానాలను దిగువ తెల్పిన ఆసుపత్రులు, సంస్థలు మాత్రమే స్వీకరించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఆంధ్రనగరాలలోని రక్తం బ్యాంకులు:- 1. కేంద్రరక్తంబ్యాంకు, ఉస్మానియా ఆసుపత్రి, హైదరాబాదు, 2. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హైదరాబాదు, 3. నిలోఫర్ ఆసుపత్రి, హైదరాబాదు, 4. ఛాతీవ్యాధులు. టి. బి. ఆసుపత్రి, ఎర్రగడ్డ, హైదరాబాదు, 5. రేడియంసంస్థ, కాన్సర్ ఆసుపత్రి, హైదరాబాదు, 6. గాంధీ ఆసుపత్రి, సికింద్రాబాదు,

జిల్లాలలోని రక్తంబ్యాంకులు:- 1. కింగ్ జార్జి ఆసుపత్రి, విశాఖపట్నం, 2. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కాకినాడ, 3. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, గుంటూరు. 4. ప్రభుత్వజనరల్ ఆసుపత్రి, కర్నూలు. 5. మహాత్మాగాంధి మెమోరియల్ ఆసుపత్రి వరంగల్లు, 6. జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి శ్రీకాకుళం, 7. జిల్లాహెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి, ఏలూరు, 8. జిల్లాహెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి, మచిలీపట్నం, 9. జిల్లాహెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి అనంతపురం, 10. జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి, చిత్తూరు. 11. జిల్లాహెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి కడప, 12. జిల్లాహెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి, నెల్లూరు, 13 జిల్లాహెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి, రాజమండ్రి, 14. జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి, నిజామాబాదు, 15. ప్రభుత్వ డబ్ల్యు. యస్. టి. బి. సి. డి. ఆసుపత్రి, నెల్లూరు. 16. నాగార్జునసాగర్ ఆసుపత్రి విజయపురి. (ఉత్తర)

రక్తదానం యివ్వదలచిన వ్యక్తులు పైసంస్థలకు వెళ్ళాలనీ, ఆసుపత్రి అధికారులు పిలిచినప్పుడువచ్చి రక్తదానం ఇవ్వదలచినవారు, వయసు, అడ్రసు తెలుపుతూ తమ పేర్లను పైఆసుపత్రులలో నమోదు చేసుకోవాలని ప్రజలను కోరడమైనది.

జామంవల్లతింటి పూర్తిగా లేనందున అనేకమంది నంజువ్యాధికి గురవుతున్నారనీ, పోషక వస్తువుల లోపంవల్ల అనేక రకాల యితర వ్యాధులు వస్తున్నాయనీ శరణార్థులుగా వస్తున్న వైద్యులు చెపుతున్నారు. క్షయ, గ్రహణి, కలరా వ్యాధులు మరీ ఎక్కువగా వున్నాయట.

శరణార్థుల సమస్య, అడపాదడపా ఆహారంలోపం కొట్లాటలు, పెచ్చుపెరిగిన బ్లాకుమార్కెటులు ప్రజల నైతిక శక్తిని క్షీణింపచేశాయనీ, పాలకులకు అదొక కొత్తసమస్యగా తయారైనదనీ పంటలను కాపాడుకుండా చేలవద్ద కాపలావుండడం, అవసరమౌతోందట. ముందెన్నడూలేని విచ్చగాండ్ల బెడద, దొంగతనాలు ఎక్కువైనాయట. దగ్గరలోవున్న జపాన్‌లోగాని, తైవాన్‌లోనూ ప్రకృతి వైపరీత్యాల వల్ల యిట్టివిపత్తులు ఎందుకు రావనీ, చైనాలోనే రావడానికి కారణమేమిటనీ అందరడుగుతున్నారట. అతివృష్టి, అనావృష్టులవల్ల సముదాయికి దెబ్బతీయ వుండదుగదా. ఉప్పుచేపలు కూడ దొరక్క పోవడానికి కారణమేమిటని అందరూ ముక్కుమీద వేలు వేసుకుంటున్నారట.

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

కమీషన్ ఏజంటు ఉస్మాన్ గంజ్

ఫోన్ నెం 4412

హైదరాబాద్, ఫిబ్రవరి 11

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు)

పాలకుర్తి బియ్యం	47-00 58-00
గుజ్జులు	48-00 58-50
నెం. 19 నెంబర్లు	50-00 57-00
దొడ్డుబియ్యం	48-00 50-00
జనంగి	45-00 49-00
జానకరాంలు	48-00 49-00
బంగారుతీగెలు	63-00 64-00
గొట్టెబియ్యం	48-00 46-00
24 నెంబర్లు	64-00 66-00
ఎస్. టి. కె. బియ్యం	63-00 64-00
కొత్త పాంబట్లు	49-50 57-00
వరంగల్ పాంబట్లు	62-00 76-00
కుసుమబియ్యం	57-00 58-00
పచ్చజొన్నలు	29-00 35-50
తెల్లజొన్నలు	29-00 34-00
తెల్లజొన్నలు	51-00 57-00
పసుపు	148-00 158-00
కందులు పెద్దవి	48-00 50-50
కందులు చిన్నవి	42-00 48-50
మినుములు	60-00 66-00
పెసలు	40-00 42-00
పెసలు	40-00 42-00
ఉలవలు	29-00 29-00
శెనగలు	50-00 59-00
యిరపకాయలు	152-00 210-00
చింతపండు	50-00 110-00
పుల్లిగడ్డ	31-00 40-000
యెల్లిగడ్డ	80-00 118-00
తెల్లనువ్వులు	88 00 110-00
ఆముదాలు	58-00 60-00
ధనియాలు	40-00 60-00
కుసుములు	63-00 68-00
ఇలాతిపల్కు పెద్దది	93-00 95-00
ఇలాతిపల్కు చిన్నది	67-00 69-00
బస్సిగోధుమలు	64-00 72-00
శర్బతి గోధుమలు	53-00 56-00
పత్తిగింజలు	35-00 37-00
కందివప్పు పెద్దది	48-00 50-55
కందివప్పుచిన్నది	40-00 42-25
సెనగవప్పు	54-00 61-00
మినువప్పు	86-00 90-00
పెసరవప్పు	64-00 66-00
పప్పుమూ నె 10కిలోలు	15-68 15-75
కల్నిపిండి	23-75 24-00

మలేసియా నిర్మాణం ఆగబోదు

మలయా రక్షణమంత్రి ఉద్ఘాటన

సింగపూర్, ఫిబ్రవరి 12

మలయా రక్షణ మంత్రి మరియు ఉపప్రధాని టుంక్ అబ్దుల్ రజాక్ కౌలాలంపూర్‌లో మాట్లాడుతూమలేసియా నిర్మాణం నిర్ణీత పథకాన్ని అనుసరించి జరిగిపోగలదని ఇండోనేషియా శత్రువులు లక్ష్యపెట్టేదిలేదని స్పష్టం చేశారు.

ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాందియో జకార్తాలో చేసిన ప్రకటనపై ఈతను పైవిధంగా ప్రకటించాడు.

మహిళల అంతర్జాతీయ బ్యాడ్ మింటన్ పోటీలు

బొంబాయి, ఫిబ్ర 12

మార్చి 8, 9 తేదీలలో న్యూజిలాండ్ ఇండియా మహిళల జట్లమధ్య పైపూర్‌లో బ్యాడ్ మింటన్ పోటీలు జరుగుతవి.

18 వ సంయుక్త వారం

సారథి స్టూడియోస్.

ఆత్మబంధువు

దర్శకత్వం: రామకృష్ణ

దీపక్ సెలెక్టు

హైదరాబాద్ బొలారం

ఆటలు: 2-00, 7-30, 10-30.

—నవయుగ.

నేటి రాత్రి

అగవతి పిక్చర్స్:

అన్నపూర్ణ

(తెలుగు)

తా॥ జమున, జగ్గయ్య, గుమ్మడి, గిరిజ, రేలంగి, రమణారెడ్డి.

దర్శకత్వం: వి. మధుసూదనరావు

రాజేశ్వర్ టాకీస్

సికింద్రాబాద్

ఆటలు: 2-00, 7-30, 10-30.

నేటి రాత్రి

పద్మినీ పిక్చర్స్:

పెంపుడు కూతురు

(తెలుగు)

నిర్మాత దర్శకుడు: బి. ఆర్. పంతులు

తా: ఎన్. టి. రామారావు, హర్‌నాథ్ రాజు, రేలంగి, రమణారెడ్డి, బాలకృష్ణ, లంకాసత్యం, దేవిక, రమాదేవి, అరుణశ్రీ, మాంతి.

కమల్- హైదరాబాద్

అలంకార్- సికింద్రాబాద్

ఆటలు: 7-30, 10-30 గం॥

మార్కండేయ- వరంగల్

రోజ్- కరీంనగర్

నేటి రాత్రి

జూపిటర్ పిక్చర్స్:

వాల్మీకి

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, రాజసులోచన, రఘురామయ్య, లీలావతి, పద్మనాభం, మీనాకుమారి, రాజనాల, శాంతారావు.

దర్శకత్వం: సి. ఎస్. రావు. సంగీతం: ఘంటసాల.

సాగర్- హైద్రాబాద్ మనోహర్- సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 7-30, 10-45

రాజరాజేశ్వరి- వరంగల్ అశోక్- నిజామాబాద్

—ఆస్టిండియా విడుదల.

మీలాంటి విందైన ధ్వనికి సాటిలేనిది!

నేషనల్ ఎకో రేడియో

మోడలు బి-764

ప్రకటన

యిటీవలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముయొక్క ప్రెస్‌నోటు ననుసరించి ది, 28-2-69 రోజున ఆంధ్రప్రదేశ్ రిజిష్టర్డు స్టాక్ హోల్డర్స్ కాని వర్తకులందరూ తమ స్టాకును తెలియ పరుచుతూ ది. 1-3-69 నుండి వ్యాపారము ఆ హోదాలో చేయుటకు వీలు లేనందున రాష్ట్రములోని బాస్ రిజిష్టర్డు ఐరన్ అండ్ స్టీలు వర్తకులందరూ ది. 17-2-69న మధ్యాహ్నము గం. 1 లకు హైదరాబాదులోని "కాయితీ హాలు" (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) వెనుకలో జరుగబోవు సమావేశమునకు హాజరు కాగలందులకు కోరుచున్నాము.

వివరములకు హైదరాబాదులోని ఈ యీ క్రింది టెలిఫోను నెంబర్లకు ఫోనుచేయ గోరుదుము.

నెం. 5889, 74841, 74133

గమనిక:- గడువు ఎక్కువ లేనందున దీనినే ఆహ్వానముగా భావించి సమావేశమునకు హాజరు కాగలరు.

కన్వీనర్లు:- (1) నికింద్రాబాద్, హైదరాబాద్ ఐరన్ అండ్ స్టీల్ మర్చంట్స్ అసోసియేషన్.

(2) విజయవాడ ఐరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్స్ అసోసియేషన్.

జాతీయ గీతాలాపన పోటీలు

సిద్దిపేటలో నిర్వహణ

సిద్దిపేట, ఫిబ్ర 12

స్థానిక సెకండరీ పాఠశాల ఆవరణలో యీనెల 9 న సిద్దిపేట డివిజను పాఠశాలల విద్యార్థుల జాతీయ గీతాలాపన పోటీలు జరిగినవి. ఇందు వివిధ పాఠశాలలకు సంబంధించిన బృందములు పాల్గొన్నవి. శ్రీ శ్రీ రాములు (స్థానిక బహుళార్థసాధకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు) అధ్యక్షతన సమావేశము జరిగినది. శ్రీ వేముగంటి నరసింహాచార్యులు జాతీయ గీత ప్రాశస్త్యాన్ని గురించి ప్రసంగించిరి.

శ్రీయుతులు హెచ్. వేంకటరామయ్య పంతులు, వరిగొండ రామచంద్రరావు, లోకేంద్రరావు, కె. చంద్రమౌళిగారలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిరి.

స్థానిక సెకండరీ పాఠశాల బృందమునకు ప్రథమ బహుమతి. కాకోన్నత పాఠశాల బృందమునకు ద్వితీయ బహుమతి, లచ్చపేట పరిషదున్నత పాఠశాల బృందమునకు కన్సోలేషన్ బహుమతియు లభించినవి.

డాక్టర్ అమృత నారాయణబహుమతులు పంచిపెట్టిరి. సెకండరీ పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. వెంకటేశ్వర్లు వందన సమర్పణతో సమావేశము సమాప్తమైనది.

చైనాను ఇక భారతదేశం నమ్మడం కల్ల

లండన్‌లోని భారత హైకమిషనర్ స్పష్టీకరణ

లండన్, ఫిబ్రవరి 12

ఇండియా-చైనాను ఎప్పటికీ విశ్వసించబోదు అని బ్రిటన్‌లోని భారత హైకమిషనర్ ఎం. వి. చాగ్లా తెలిపారు.

భారత సరిహద్దులలో పోరాటం ఆగిపోయిందని చైనా ఇక రక్షణనిధికై విరాళాల సేకరించాల్సిన పనిలేదని కొందరు అంటుండటం నేను విన్నాను. కాని ఇది పూర్తిగా తప్పుడు అభిప్రాయం. ప్రస్తుతం పోరాటం జరుగకున్నా ప్రమాద స్థితి ముగియలేదు. చైనా దురాక్రమణ దాడి తన సైన్యాల వెనక్కు ఉపసంహరించుకోలేదు అని అన్నారు చాగ్లా. ఒకవేళ్ళ ఇండియా చైనాలమధ్య సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కరింపబడినా చైనాను మనం నమ్మేదిలేదు. భారతదేశం తన ఉత్తరసరిహద్దుల రక్షణకు పూర్తిగా అయత్నంగానేవుంటే. భారతదేశం చరిత్ర నేర్చిన పాఠాలు గ్రహించుకొని తన రక్షణ శక్తిని వెనక్కొందించుకొంటుంది అని చెప్పారు వీరు.

అవాంఛనీయ శక్తులపై పోలీసు నిఘా

నగరంలో 81 మంది నిర్బంధం

హైదరాబాద్, ఫిబ్ర 12

పోలీసు డిప్యూటీ కమిషనర్ (శాంతి భద్రతలు) శ్రీ టి. పాన్నయ్య పర్యవేక్షణ క్రింద నగర పోలీసు స్పెషల్ స్క్వాడ్ మొన్నరాత్రి జరిపిన దాడులలో జూదాలు, అక్రమ చట్టాలు ఉల్లంఘన, కాలికలను వేధించారన్న ఆరోపణలపై 81 మందిని అరెస్టు చేయటం జరిగింది.

మెహిదీపట్నం, మహంకాళివీధి, రయిన్‌బజారు పికింద్రాబాదులోని మార్కెట్టువీధి కవాడిగూడా, ఛత్రినాకా, చార్మినార్, కాచీగూడా ప్రాంతాలందు ఈదాడులు జరిగాయి. నట్టా వ్యాపారం చేశారన్న ఆరోపణపై 42 మందిని పోలీసు అధికారులు అరెస్టుచేసి వారివద్ద రూ. 116 లు నగదును స్వాధీనం చేసుకొన్నారు.

కాలికలను వెంటాడి వేధించారన్న అనుమానంపై 11 మందిని నిర్బంధంలోకి తీసుకోవటం జరిగింది. కాపు సాయిని దొంగతనముగా చేరవేస్తున్నారన్న ఆరోపణపై 22 మందిని అరెస్టుచేసి వారివద్దవున్న 13 గ్యాలనుల కాపు సారాయిని పోలీసులు వశపరచుకొన్నారు.

నగరంలోని అవాంఛనీయ యక్షులను అరుపుచేయుటకై పోలీసు ప్రత్యేక నిఘాంది 14 రోజుల నుంచి పలువిధ ప్రాంతాలలో దాడులు జరుపుచున్నది. ఈదాడులలో 808 మందిని అరెస్టు చేసింది. సట్టా వ్యాపారము చేస్తున్న వారందరి నుంచి జరిమానాల రూపంలో రూ. 8750 లు వసూలు చేయబడినవి.

జమ్మూ - కాశ్మీర్ వ్యవసాయరంగంలో సాధించిన ప్రగతి

రాష్ట్ర అసెంబ్లీలో ఆహార వ్యవసాయ శాఖల మంత్రి వివరణ

జమ్మూ, ఫిబ్ర 12

జమ్మూ, కాశ్మీర్‌లోని ఆహార ధాన్యాల ఉత్పత్తి 1961-62 లో 4.000 లక్షల మణుగులకు పెరిగిందని ఆహార వ్యవసాయశాఖల మంత్రి శ్రీ అస్సందుల్లా మీర్ నిన్న జమ్మూ, కాశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో రాష్ట్రప్రభుత్వం తీసుకొన్న చర్యల దృష్ట్యా వ్యవసాయోత్పత్తులు పెరగటం జరిగిందన్న అదనముగా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన. 1962-63 లో 7.18 లక్షల మణుగుల ఆహారధాన్యాలు పండించాలన్న టార్గెట్ పెట్టుకోబడిందన్నారు. వర్తమాన సంవత్సరములో 2.94 లక్షల మణుగుల ధాన్యం అదనముగా పండగలదని భావించబడుచున్నదని ఆహార వ్యవసాయశాఖల మంత్రి చెప్పారు.

1962-63 లో మరో 27 పారిశ్రామిక కేంద్రాలు వెలకొల్పబడతాయని పరిశ్రమల వాణిజ్యశాఖల మంత్రి శ్రీ దుర్గాప్రసాద్ ధార్ అసెంబ్లీలో వెల్లడించారు.

వెనకబడ్డ తరగతులవారి సంక్షేమము నిమిత్తం 1961-62 లో రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 లక్షల 50 వేలు మొత్తం మంజూరు చేసిందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి ఒక ప్రశ్నకు జవాబుచెప్పారు.

తూర్పు గోదావరి జిల్లాలో ముఖ్య మంత్రి పర్యటన

రక్షణ నిధికి భూరి విరాళాల సమర్పణ

హైద్రాబాద్, ఫిబ్ర 12

ముఖ్య మంత్రి డా॥ నీలం సంజీవ రెడ్డి ఈ మధ్య తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించిన సందర్భములో జిల్లాలోని అన్ని ప్రధాన తాలూకా కేంద్ర కార్యస్థానాలలోనూ అనేక సభలలో ప్రసంగించారు. ఈ పర్యటన సందర్భంలో జాతీయ రక్షణ నిధికై సేకరించిన రూ. 27 లక్షలకు మించిన మొత్తము ఆయనకు సమర్పించబడింది. దీనితో కలుపుకొని యీ జిల్లాలో రక్షణ నిధికి మొత్తము రూ. 85 లక్షలు వసూలైంది. కాగా అధిక విరాళము మొత్తము దృష్ట్యా రాష్ట్రంలో యీ జిల్లాదే ప్రథమ స్థానం.

ముఖ్య మంత్రి, రాజమండ్రి, కొత్తపేట, రాజోలు, అమలాపురం, రామచంద్రాపురం, కాకినాడ, పామర్రు, తునిలలో బహిరంగ సభలలో ప్రసంగించారు. రామచంద్రాపురం తాలూకా కపిలేశ్వరపురంలో పంచాయతీ నిర్మించిన ప్రజామతి గృహానికి ప్రారంభోత్సవం చేశారు. గొల్లప్రోలు పంచాయతీ సమితిలోని రాచపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెరిచారు. పెద్దాపురంలో మునిసిపల్ వాటర్ వర్క్సుకు ప్రారంభోత్సవం చేశారు.

ముఖ్యమంత్రి పిఠాపురంలో బహిరంగ రంగస్థలానికి ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య మంత్రి పర్యటించిన ప్రతిచోటా ప్రజలు ఆయనకు ఘన స్వాగతమిచ్చారు. ఆయన ప్రసంగాలను సావధానముగా విన్నారు. జనవరి 30వ తేదీన పిఠాపురంలో జరిగిన సభలో మృతవీరుల సంస్మరణార్థం రెండు నిముషాలు మౌనం పాటించారు.

జాతీయ రక్షణ నిధికై డెల్టా ప్రాంతములో రూ. 9 లక్షలకు పైగా లభింపగా, రామచంద్రాపురం తాలూకాలో సుమారు రూ. 7 లక్షలు వసూలయ్యాయి. కాకినాడ మున్సిపాలిటీ రూ. 4.5 లక్షలు సమర్పించింది. అధిక మొత్తం విరాళమిచ్చిన మున్సిపాలిటీ ఇదే. రాజమండ్రి మున్సిపాలిటీ రూ. 3.5 లక్షలు ఇవ్వగా కడప, రాజోలు, వాగారం, కొత్తపేట, పంచాయతీ సమితులు తలా లక్ష రూపాయల వంతున విరాళమిచ్చాయి.

రక్షణ నిధికి ఉదారముగా విరాళాలిచ్చి, తమ జిల్లాకు కీర్తి తెచ్చుటకు తూర్పు గోదావరి జిల్లా ప్రజలను, పౌర రక్షణ కమిటీలను డాక్టర్ సంజీవ రెడ్డి అభినందించారు. ప్రస్తుత సరిహద్దు వివాదాన్ని గూర్చి ఆయన వివరించారు. అనుకూల పరిస్థితులలో దేశ స్వాతంత్ర్య పరిరక్షణకై పోరాడే జవానుల కుటుంబాల సహాయార్థము రక్షణ నిధి మొత్తాలు ప్రధానముగా ఉద్దేశించబడినాయని ఆయన అన్నారు. రక్షణ కృషి నిమిత్తం కనీసము ఒక రూపాయి విరాళాన్నియినా తమ పేర కొనడానికి వీలుగా తూర్పు గోదావరి జిల్లా ప్రజలు ఇతోధికంగా విరాళాలివ్వగలరని ముఖ్య మంత్రి ఆశాభావం ప్రకటించారు.

భారతదేశం ఎగుమతి చేసే ఇనుపఖనిజం

ధరనుగూర్చి సంప్రదించేందుకు త్వరలో రెండుప్రతినిధివర్గాల రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

వర్తమాన సంవత్సరంలో భారతదేశం సరఫరాచేసే ఇనుపరాయి ధరగూర్చి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషనుతో సంప్రదించడానికి రుమేనియా జేకోస్లవాకియాల నుండి త్వరలో రెండు ప్రతినిధి వర్గాలు రానున్నాయి.

జపాన్ ఎగుమతి భారతదేశంనుండి ఇనుపరాయిని అధికంగా కొనే దేశం జేకోస్లవేకియాయే. ఈ దేశాలకు ఎంతఇనుపరాయి ఎగుమతిచేయాలో ఈ దేశాలతో చేసుకోబడిన వాణిజ్య ఒప్పందాలలో నిర్ణయింపబడినా ధరమాత్రం నిర్ణయం చేయబడలేదు.

ఇరాకులో ఆస్తుల జప్తు

బగ్దాద్, ఫిబ్ర 12

పూర్వ ప్రభుత్వంలో ప్రధాన పదవులు నిర్వహించిన 80 మంది అన్ని ఆస్తుల అన్నింటిని జప్తు చేయమన్నటులు ఇరాక్ నేషనల్ రెవల్యూషనరీ కౌన్సిల్ నేడు ప్రకటించింది.



కర్నూలు వైద్యకళాశాల క్లినికల్ రిసెర్చి బ్లాకుకు 10వ తేదీన ముఖ్యమంత్రి శంకుస్థాపన కావించినప్పటిచిత్రం.



ఇటీవల ముగిసిన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలోని సమాచారశాఖ స్టాలును ఫోర్డు ఫౌండేషన్ పత్రులు సందర్శించినప్పుడు తీసినచిత్రం.

గోలకొండ గ్రంథాలయం

సమర సాహిత్యం

మనదేశానికి ఏర్పడిన అనతికాలపు వివక్షర అవాంతర పరిస్థితిలో మన ప్రయత్నాలన్నీ ఏకోన్ముఖమై జాతీయరక్షణదీక్ష వెల్లివిరుస్తున్నట్లే మనసాహిత్యంకూడా వీరరసోద్దీపనముగా శతఘ్నినిర్మాణనోత్సాహ ప్రేరణగా రూపొందాల్సి ఉంది- ఉద్దృష్ట్యా హిందీ, ఉర్దూ, కన్నడల్లో కొంతకృషి ద్యోతకమవుతున్నది- తెలుగులో రచయితలు సాధారణముగా అన్ని ఉద్యమాలకూ స్పందించినంతగా దేశ రక్షణోద్యమం పట్ల స్పందించం కాలేదనిపిస్తున్నది- పుంఖానుపుంఖాలుగా గేయాలు, కథలు, నాటకాలు జాతిని సమరోన్ముఖంచేస్తూ సృష్టించ దగిన స్ఫూర్తి, ఉద్రేకంగల తెలుగు రచయిత ఇంకా నిస్తేజంగానే ఉండి పోతున్నాడు. అభ్యుదయ వాదులకు ప్రగతిశీలురకు, విప్లవనేతలకు కూడా ఇంకా కరంకం పెగలడంలేదు, ఎందుకో-

అయినా దేశం మరీ మూగవోలేదు అమూలఅమూల సమర సాహిత్యారావం వినిపిస్తున్నది. ఈసమర సాహిత్యం ముఖ్యంగా ఆలిండియా రేడియో వారు యెక్కువగా సృష్టింపజేస్తున్నారు. ఈ రంగంలో కాక స్వతంత్రంగా కొందరు రచయితలు కూడా కొన్నిపుస్తకాలు వ్రాస్తున్నారు. కాని ఒక్కటిరెండు- ఈ సమర సాహిత్య కృషికి ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య లంగరరాదడం లేదు. ప్రభుత్వం ఆశించిన వ్యక్తులు సమర సాహిత్యం వ్రాయడంలేదు, సమర సాహిత్యం వ్రాస్తున్నవారు ప్రభుత్వ దృష్టిలో ఉన్నవారుకారు. ఇందువల్ల కూడా తెలుగులో సమర సాహిత్య వాతావరణం మన్నుష్టంగా గోచరం కావడం లేదు.

ఈమధ్యవెల్వడిన సమర సాహిత్య రచనలు కొన్ని మాకాత్యాలయానికి చేరాయి. వాటిలో కొన్నిటిని స్థాలీపులాకరిగా ఇక్కడ పరిచయం చేస్తున్నాము.

తుది విజయం, మనదినిజం

శ్రీశాళోజీ రచన, రచయిత పేర, హన్మకొండ పోస్టు, వరంగల్ కు 8 న. పైన పోస్టేజిబిళ్ళలు పంపితే పుస్తకం లభిస్తుంది.

తెలుగులో సృష్టింపబడిన సమర సాహిత్యరచనల్లో ప్రచారపుహళ్ళతో పాటు సాహిత్యపు విలువలుకూడా నిండుగాఉన్న గేయాల పుస్తకమిది. శాళోజీ సూటిగా, గాఢంగా చెప్పగల రచనాపటిమ గలవాడు. చైనా రాక్షసుల్ని ఎదిరించి వీరస్వర్గరథంలంకరించిన కొందరు భారతసైనికవీరుల్ని స్మరిస్తూ వ్రాసిన కొన్ని గేయాలు నిజంగా పులకరింతలుకాకపోవు- "హరహర హర మహదేవ" గేయం ఒక ఉత్తమ గేయ ఖండం. "రక్తపువ్రళి"కి రచయిత పంచశీలప్రపంచం ప్రథమ సంతకం చారుడు పంచతంత్రవ్యవహరిస్తాడని అనుకోలేదంటాడు- బహు సుందరమైన పదాలతో గొప్ప శక్తిని చూపించిన గేయాలనంపుటిది. ఇరుదులో ప్రతి గేయం వీర రసగుళిక-ఇందులోని కొన్ని గేయాల్ని ఆలిండియారేడియోవారు రికార్డు చేసుకొని రచయితకు యిచ్చిన స్పందనఫలముతో ఈ పుస్తకము ముద్రించబడింది. వెలలేదు. అమ్మగానికి కాదు, కేవలం వినియోగానికే.

వందేమాతరం

వాటిక- రచన: శ్రీ గొల్లపూడి మారుతిరావు. రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ వారి ప్రచురణ. వెల రూపాయి.

రణరంగములో ఒక సిపాయి జీవితము కథాస్థానముగా నడిచిన ఏకాంకిక యిది. దీనిలోభాగమవానికన్న సాంకేతిక ప్రాయోగిక విశేషాంశాలు ప్రాధాన్యము ఎక్కువ యివ్వబడింది. వాటికను ప్రదర్శించడంలో ప్రజలకు అవగాహనఅయ్యే పాత్రలకన్న ప్రయోక్తలు పడవలసి వచ్చే కష్టపు పాళ్ళెక్కువ. సైనిక సాంకేతిక వ్యవహారంతోను నటులకు రచయిత యిచ్చే నటనాసూచనలతోను పుస్తకమూడుపళ్ళు నిండిపోయింది. వాటికా రచనలో దొర్లిన కొన్ని అసహజ విశేషాలను రచయిత తెలిసి తెలిసీ దొర్లించి దానికి సమర్థనను రూపించుకోడము కొంత కనిపిస్తుంది. ఈ వాటిక చాలా చోట్ల ప్రదర్శిస్తున్నారు కూడా. నాటిక చదివినప్పుడున్నంత బాగా ప్రదర్శిస్తున్నాడు ఉండడము లేదని తెలుస్తున్నది.

చైనా దురాక్రమణ గేయాలు

శ్రీ బూరెల సత్యనారాయణమూర్తి రచన చందా నారాయణ స్మృతి, నిజాం రాష్ట్రపు వారి ప్రచురణ. వెల పావలా.

ఇందులోని గేయాలు మంచి ఊపుతో కదనసంగీతపు నడకలకు అనుగుణముగా నడిచాయి. చాలా సాధారణ పదాలతో ఎన్నుకున్న "మీటర్" కూడా కదనసంగీతానికి అనుగుణముగానే ఉంది. బృంద గానాల్లోనూ, ఊరేగింపు విన్యాసాల్లోనూ వాడుకోడానికి ఈ గేయాలు చాలాఅనువుగా ఉంటాయి.

చైనా దురాక్రమణ గొల్ల కథ

శ్రీ వి. పెంచ్, రాజలింగం రచన కరీంనగర్ జిల్లా రచయితలసంఘము ఆధ్వర్యాన ప్రచురణ, వెల 30 న పైసలు ఒక గొల్లకథాబృందాన్ని కూర్చుకొని గ్రామాల్లో చైనా దురాక్రమణ చరిత్రను కథగా వివరించడానికి అనువుగా చేసిన ప్రయత్నమిది.

భారతదేశంపై చైనా దురాక్రమణ

రచయితలు: వందేమాతరం వీరభద్రరావు, వందేమాతరం రామచంద్రరావు (ఎ-ఎల్-ఏ), ప్రకాశకులు: వి- భూమయ్య, అందోలు, మెదకుజిల్లా, వెల 60 న- పైసలు.

మనదేశంమీద చైనాదురాక్రమణ చరిత్రను సుబోధంగా యీ లఘుపుస్తకంలో వ్రాశారు- చైనా వారు తోడుతున్న ప్రాంతాలు, వాటి భౌగోళిక రాజకీయ విశేషాలు చైనా ఎత్తులోని దురుద్దేశాలు, దాని సామ్రాజ్యవాద దృష్టిలోని లేకితనం.

కొత్తరకం పాలపొడి

కీల్, ఫిబ్రవరి 12

పిల్లలకు పట్టించే డబ్బా పాలలో దోషాలున్నట్లు న్యూమోనియా వ్యాధి సోకుతున్నట్లునూ ఇటీవల పరిశోధనల వల్ల తేలింది. పాలు విషయములో అనుభవం గడించిన విజ్ఞానులు చెక్కు పరిశోధనలుజేసి పిల్లల ఆరోగ్యానికి భంగకరముకాని పాలపొడిని తయారు చేయడానికొత్త విధానంకనిపెట్టేరు. లోపం సాధారణముగా పాలపొడి నీళ్ళలో కరగకుండ ముద్దకట్టి వేయడము వల్లనని తేలింది. పొడి ముద్దకట్టకుండ నీళ్ళలో వేయగనే తడతడా కరిగిపోయేదాగ విధానం కనిపెట్టేరు. ఈ కొత్త విధానాన్ని అమెరికాలో రూపొందించేరు. పశ్చిమ జర్మనీలోని కీల్ పరిశోధన కేంద్రములో ఆవిధానాన్ని అభివృద్ధిచేసి అవలంబించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

(యు. పి. ఎస్)

ఇరాక్ ప్రభుత్వానికి తూర్పు జర్మనీ పరిగణన

బెర్లిన్, ఫిబ్ర 12

ఇరాక్‌తో ఏర్పడిన నూతన ప్రభుత్వాన్ని తూర్పు జర్మనీ గుర్తించినది.

మనంతీసుకోవలసిన జాగ్రత్తలు-అన్నీ ఈ పుస్తకంలో దిగ్దర్శనంగా చర్చించబడ్డాయి-

నేటి రాత్రి

వి. వి. ఎమ్స్:

'మన్ మౌజీ'

సంగీతం: మదన్ మోహన్

దిల్‌షాద్ & మినర్వా

హైదరాబాద్ నికింద్రాబాద్

2-30, 7-30, 10-30

మరియు

చిత్రలేఖ మోహన్

(ఎమ్. బీదర్) పొరంగాబాద్

త్వరలో విడుదల: ప్రకాష్-గుల్బరా

అన్నపూర్ణ పిక్చర్స్ (1962) విడుదల

ప్రకటన

నేను మద్దాల మూడెమ్మ వారి తండ్రి గండయ్యగారికర్జ ఒక పెంకుటిల్లు నెం. 1-8-600 వ 1-8-605 మరియు 1-8-606 నల్లకుంట హైదరాబాద్‌లో గలది కొనుటకు నిశ్చయించి బయానాయిచ్చినాను దీనిపైన యెవ్వరికి యే విధమైన హక్కులేక ఆక్షేపణలున్నవారము రోజులలో తెలుపవలెను లేని యెడల యే విధమైన పుజరువుండ జేరదు.

ఇట్లు

కాలేరు ఆంజనేయులు

15-4-410 ఉస్మాన్ పాయి.

హైద్రాబాద్.

టెండర్ నోటీసు

సాలార్ జంగ్ మ్యూజియంలో ఎంబాయిడరీస్ పెయింటింగుల ఫ్రేమింగ్ కొరకు కొటేషనుల పంపుటకు ఆఖరు తేదీని ఒక వారం అనగా 19-2-69 వరకు పొడిగించబడినది.

అకౌంట్స్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్.

సాలార్ జంగ్ మ్యూజియం బోర్డు.

12 వ సంయుక్త వారం

ప్రభాత్ లో

ప్రత్యేక వేళలు:

2-00, 6-00, 9-30

జయంతి పిక్చర్స్ వారి

శ్రీ కృష్ణార్జున యుద్ధము

(తెలుగు)

ప్రభాత్ - హైదరాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-30

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 7-30, 10-45.

—విజయ విడుదల.

నేడు, రేపు

సా॥ 2-00 గం.

ప్రత్యేక మ్యాటినీ

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్:

పెళ్లి పిలుపు

డా: ఎస్. టి. రామారావు, జీవిత రేలంగి, సూర్యకాంతం.

కమల్ టాకీస్

చాదర్ ఘాట్, హైదరాబాద్.

మశూచి

టీకాలు వేయబడని జనావాసాలలో ప్రారంభమౌతుంది

టీకాలు మిమ్ములను, మీ కుటుంబమును,

మీ ఇరుగు పొరుగును రక్షిస్తాయి

ఈరోజే టీకాలు వేయించుకోండి

ఆలస్యం ప్రమాదకరం

DA 62/738

టెండర్ నోటీసు నెం. 21

హైదరాబాద్ పనజ్‌నగర్ సమీపమునకు కూకట్‌పల్లిలోని సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టుకు దిగువ పనుల నిర్వహించుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి. డబ్ల్యు. డి. రైల్వేలు, సెంట్రల్ పబ్లిక్ వర్క్సు శాఖలు మరియు ప్రభ్వాత కంపెనీలలో రిజిష్టరయిన కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు అంచనా విలువ	టెండరు ఫారము వెల	డిపాజిట్	సేల్ స్టార్టు తేదీ	సమయము పొడిగింపు తేదీ	టెండర్ తెరచు తేదీ	టెండర్ వ్యాలిడిటీ గడువు
(1)	ఫ్యాక్టరీ ప్రాంతంలో వరద నీటిడ్రెయినుల వాటర్ కౌండ్ మెకాడమ్ రోడ్ నిర్మాణం.	రు. 1,40 000	రు. 8,500	రు. న. పై 5 - 10				4 నెలలు

(1) టెండర్ ఫారములు 14-2-69 సా॥ 3-30 వరకు తీసుకోబడును.

(2) టెండర్ ఫారములు 14-2-69 సా॥ 4-00 వరకు దిగువ వారిచే తెరువబడును.

(3) అంకముల షెడ్యూలుతో టెండర్ ఫారములు, స్పెసిఫికేషనులు మొదలగు వాటిని 15-2-69 నుండి 11-3-1969 వరకు ఆఫీసు పనిరోజులలో ఉ॥ 10-0 నుండి సా॥ 3-30 మధ్యన అమ్మబడును. టెండర్ డాక్యుమెంట్ ఖరీదు వాపసు యివ్వబడదు.

(4) ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు పంపగలిగిన టెండరుదారులు మాత్రమే పనికి టెండరు పంపుటకు అర్హులు.

(5) ఎమ్. డి. ఎస్. ఎస్. మరియు మద్రాసు హైవేస్ మాన్యుల్ ప్రకారము పని నిర్వహించవలెను.

(6) గెలుపొందిన టెండరుదారు పనిపొందిన 8 రోజులలోపు ప్రాజెక్టు అధికారులచే నిర్ణయించబడిన ప్రకారం అగ్రిమెంటు బాండు వ్రాసియివ్వవలెను.

(7) కోరబడిన డిపాజిట్ పైకం "ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్" పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌లో చెల్లించవలెను. పైవారి పేర బ్యాంకు డ్రాఫ్టుద్వారా పైకం చెల్లించవచ్చును.

(8) టెండర్ డాక్యుమెంట్లు పొందుటకు కోరేయెడల కంట్రాక్టర్లు స్టేట్ పి. డబ్ల్యు. డి. రైల్వేలు మొదలగు వాటితో రిజిస్ట్రేషన్ అయిన కాపీని అందజేయవలెను.

(9) బయట ప్రదేశములలోని కంట్రాక్టర్లు టెండరు డాక్యుమెంట్లు కోరేయెడల, టెండర్ డాక్యుమెంట్ల ఖరీదు చెల్లించిన మణియార్డరు రసీదును వరైన సమయములోపు అందజేయవలెను. పోస్టల్ రవాణాలో అయ్యే ఆలస్యమునకు యీ సంస్థ బాధ్యత వహించదు.

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ తరఫున

తేదీ: 8-2-1969

"గాంధిభవన్"

హైదరాబాద్ (ఆం-ప్ర)

(సం) (టి. వీరవాధ్ రాయ్)

ప్రాజెక్టు ఇంజనీర్

Edited printed and published by N. Nrothan Reddy M. A tor the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P.)

పశువుల వేలం ప్రకటన

కాకినాడ క్యాటిల్ కండైరీ ఫారమునకు చెందిన 26 పరిచేయబడిన 1 ఒంగోలు గిత్తదూడ, 3 ఒంగోలు ఎడ్లు, 1 ఒంగోలు ఆవు, 4 ముర్రా గిత్త దూడలు, 1 ముర్రా గేదె, 16 మాంద్యాజాతి గొర్రెలు ది. 28-2-69వ తేదీన ఉదయం గం. 11-00 ల నుండి కాకినాడ క్యాటిల్ కండైరీ ఫారం ఆవరణలో బహిరంగ వేలము చేయబడును. వేలములో పాల్గొనదలచిన వారు పాటకు ముందు రూ. 100/-బు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. ధరావత్తు సొమ్ము వేలములో గెలుపొందని వారికి తిరిగి ఇచ్చివేయబడును. మిగిలిన వేలము వివరములు ఈ క్రింద ఇచ్చిన అడ్రసుకు వ్రాసి తెలుసుకొన వచ్చును. అమ్మకపు పన్ను అదనముగా చెల్లించవలెను.

(సం.) ఎస్. సి. సుందరాచారి

మానేజింగ్ డైరెక్టరు,

క్యాటిల్ కండైరీ ఫారం, కాకినాడ.